www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
31 మే 2023
సంపుటి:1 సంచిక: 221

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# మా పతకాలను గంగా నదిలో విసిరేస్తాం

## జంతర్ మంతర్ వద్ద ధర్నాలో రెజ్లర్లు హెచ్చరిక

### ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వెల్లడి


న్యూఢిల్లీ - విశాల భారతి: భారత దేశ టాప్ రెజ్లర్లు తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తున్నారు. తమ పతకాలను మంగళవారం సాయంత్రం 6 గంటలకు హరిద్వార్‌లోని గంగా నదిలో విసిరేస్తామని, ఇండియా గేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు రెజ్లర్లు సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా, వినేష్ ఫోగట్ తదితరులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆయనను తక్షణమే అరెస్ట్ చేయాలని వీరంతా డిమాండ్ చేస్తున్నారు.

మిగతా 2లో..

# ప్రపంచ దేశాలకు మోదీ ది బాస్

### పేదల విషయానికొస్తే....

"పీఎం అవాస్ యోజన కింద 3.5 కోట్ల మంది ఇండ్లను నిర్మించారు. దేశవ్యాప్తంగా 11 కోట్ల 72 లక్షల మందికి టాయిలెట్లను నిర్మించారు. జల్ జీవన్ మిషన్ కింద 12 కోట్ల ఇండ్లకు నల్లాల ద్వారా శుద్ధ మంచినీరు అందించారు. ఉజ్వల యోజన కింద 9 కోట్ల 60 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద కోవిడ్ సమయంలో 80 కోట్ల మందికి ప్రతినెలా ఉచితంగా రేషన్ అందించారు"అని పేర్కొన్నారు.



- అవినీతిరహిత, బాంబు పేలుళ్లు, హింసకు తావులేని పాలన
- అట్టడుగునున్న పేదల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడుతున్నారు
- మహజన్ సంపర్క్ అభియాన్ పేరుతో గడప గడపకూ మోదీ పథకాలు
- బీజేపీ నేతలకు బండి సంజయ్ కుమార్ పిలుపు
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నేతలతో భేటీ
- సంపర్క్ అభియాన్ పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ
- మహిళా మోర్చా నేతలతోనూ సమావేశమైన బండి సంజయ్

**కరీంనగర్ - విశాల భారతి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో దేశ అభ్యున్నతితోపాటు ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలపై ''మహజన్ సంపర్క్ అభియాన్'' పేరిట గడప గడపకు తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని ఓ హోటల్ లో బీజేపీ కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు అధ్యక్షతన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఉమ్మడి జిల్లా ఇంఛార్జీ చాడా సురేష్ రెడ్డి, మాజీమంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బోడిగె శోభ, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సత్యానారాయణ, ప్రతాప రామక్రిష్ణ, మోహన్ రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ''గత యూపీఏ హయాంలో 2జీ, కోల్, స్పెక్ట్రమ్ సహా పెద్ద ఎత్తున స్కాంలు జరిగాయి. అవినీతి తాండవించేది. ఎక్కడ చూసినా బాంబు బ్లాస్టులు, అలజడితో ప్రజలు భయాందోళనలో ఉండేవాళ్లు. మోదీ వచ్చాక అవినీతిరహిత పాలన కొనసాగుతోంది. బాంబు పేలుళ్లు, హింసకు తావులేకుండా శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించి దేశ ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా దాదాపు 50 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారు.

మిగతా 2లో..

## సికింద్రాబాద్ టు నాగ్‌పూర్ మధ్య

# వందేభారత్

### పరిశీలనలో ఉన్నట్లు అధికారుల వెల్లడి

**హైదరాబాద్, విశాల భారతి :**

సికింద్రాబాద్‌నాగ్‌పూర్ మధ్య త్వరలో మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే విశాఖ హైదరాబాద్‌తో పాటు తిరుపతి మధ్య రెండు వందేభారత్‌లు నడుస్తున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడిచే అవకాశం ఉంది. ప్రస్తుతం, రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఒకటి సికింద్రాబాద్`విశాఖపట్నం మధ్య, మరొకటి సికింద్రాబాద్`తిరుపతి మధ్య నడుస్తున్నాయి. ఇవి వారం పొడవునా 100 శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ రేటుతో నడుస్తున్నాయి.

మిగతా 2లో..





## మైనార్టీల కోసం ఇస్లామిక్ బ్యాంకు

- బీసీ రిజర్వేషన్లలో 10 శాతం కోత పెట్టిన జగన్ సర్కారు
- టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు ప్రత్యేక చట్టం
- రూ.లక్ష కోట్లున్న వ్యక్తి పేదవాడు ఎలా అవుతారు?
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

02

# దక్షిణాదికి తీవ్ర అన్యాయం

### డి లిమిటేషన్ వల్ల తక్కువ లోక్‌సభ స్థానాలకు అవకాశం

- ఉత్తరాది రాష్ట్రాలకు సీట్ల పెంపుతో లబ్ధి
- ట్విట్టర్ వేదికగా మంత్రి కెటిఆర్ వెల్లడి
- నష్టపోయే రాష్ట్రాలు గొంతు వినిపించాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, విశాల భారతి :**

2026వ సంవత్సరం తర్వాత జనాభా ప్రతిపాదికన జరుగనున్న లోక్‌సభ స్థానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అధిక జనాభాతో సతమతమవుతున్న దేశాన్ని కాపాడుకునేందుకు జనాభా నియంత్రణ పద్ధతులు పాటించాలని దశాబ్దాల నుంచి కేంద్రం చెబుతున్న మాటలను నమ్మి ప్రగతిశీల విధానాలతో జనాభా నియంత్రణ చేసిన రాష్ట్రాలు ఈరోజు తీవ్ర అన్యాయానికి లోనయ్యే అవకాశం ఉందన్నారు. ప్రగతిశీల విధానాలతో ముందుకు పోతున్న దక్షిణాది రాష్ట్రాలు ఈ నూతన డిలిమిటేషన్ వల్ల తక్కువ లోక్‌సభ స్థానాలు పొందడం బాధాకరమని ట్విట్టర్ వేదికగా తెలిపారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తులను పట్టించుకోకుండా జనాభా నియంత్రణ చేయని రాష్ట్రాలు, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్ల పెంపులో లబ్దిపొందుతున్నాయని.. ఇది దురదృష్టకరమన్నారు.

మిగతా 2లో..

# అన్నదాతలు మళ్లీ ఆగం

## పలుజిల్లాల్లో ఈదురుగాలుల వర్షం

- భారీ వర్షంతో పలు జిల్లాల్లో కొట్టుకుపోయిన ధాన్యం
- ధాన్యాం వెంటనే కొనాలని పలుచోట్ల రైతుల ఆందోళనలు



**హైదరాబాద్, విశాలభారతి**

ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి కురిసిన అకాల వర్షంతో మారోమారు అన్నదాతలు కుదేలయ్యారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా ఆరబోసిన ధాన్యం మరోమార కొట్టుకుపోయి భారీ నష్టం జరిగింది. కొట్టుకుపోయిన ధాన్యం కోసం రైతులు నానా కష్టాలు పడ్డారు. హనుమకొండ జిల్లా పరకాలలో ఈదురుగాలులు, ఉరుములు , మెరుపులతో వాన పడిరది. వరంగల్ జిల్లా నర్సంపేటలో, ములుగు జిల్లాలోని వెంకటాపూర్, ములుగు, గోవిందరావు పేట, ఏటూరునాగారం, మంగపేట, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలంలో, ఇల్లందు మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తం వర్షం కురిసింది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, ధర్మారం, ఎండపల్లిలో, కరీంనగర్‌లోని శంకరపట్నం, వేములవాడ, రుద్రంగి, చందుర్తి, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో భారీ వాన పడిరది.

మిగతా 2లో..




## పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలె

- ఎగిరే స్వేచ్ఛ ను ఆరిస్తే కురత్వమే..
- పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్మెంట్ ఆఫ్ యానిమల్స్
- (పెట) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో వినూత్న నిరసన..

02




## మహిళల అవసరాలకు తగినన్ని నిధులు

# రుణాలుగా ఇవ్వండి

- మహిళలకు ఇచ్చే రుణాల నిబంధనలను సడలించండి
- వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా ఉండేలా చూడండి
- సర్వీసు చార్జీలు లేకుండా చూడండి
- దేశంలో అత్యధికంగా మహిళల ద్వారానే 98శాతం రికవరీ
- దేశంలో 57శాతం మహిళలకు రుణాలు అందుతుంటే, మన రాష్ట్రంలో 76శాతం రుణాలు మహిళలకే ఇస్తున్నం
- 2023-24 బ్యాంకు లింకేజీ వార్షిక ప్రణాళికను ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**హైదరాబాద్ - విశాల భారతి**

మన డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాలు దేశానికే ఆదర్శం. వాళ్ళు చేస్తున్న పొదుపు, రుణ విలువలు కూడా దేశ సగటు కన్నా ఎక్కువ. మరే రాష్ట్రంలోనూ ఇంతగా పని చేస్తున్న మహిళా సంఘాలు లేవు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. సిఎం కెసిఆర్ హయాంలోనే మహిళా సంఘాలు బలోపేతం అవుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హైదరాబాద్ లోని ఓ హోటల్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ ఏడాది 202324 సంవత్సరానికి సెర్ప్ పేదరిక నిర్మూలన సంస్థ, బ్యాంకు లింకేజీ లక్ష్యం రూ.15,037.40 కోట్లుగా నిర్ణయించగా, ఈ బ్యాంకు లింకేజీ వార్షిక ప్రణాళికను మంత్రి ఎర్రబెల్లి ఆవిష్కరించారు. అలాగే, గత ఏడాది బ్యాంకు రుణాలతో చిన్న పరిశ్రమలు నెలకొల్పిన మహిళల విజయగాథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళలకు, అధికారులకు అవార్డులు అందచేశారు.

మిగతా 2లో..



బాలయ్య మూవీకి 'భగవత్ కేసరి' టైటిల్..!

08

# మైనార్టీల కోసం ఇస్లామిక్ బ్యాంకు

**విశాలభారతి, ఏపీ:**



లక్ష కోట్ల రూపాయలు ఉన్న వ్యక్తి పేదవాడు ఎలా అవుతారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రశ్నించారు. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనేదే టీడీపీ లక్ష్యమన్నారు. నాలుగు రోజుల తర్వాత తిరిగి యువగళం పాదయాత్ర మొదలైంది. వైఎస్ఆర్ జిల్లాలో లోకేశ్ యాత్ర కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ "ఎందరు పిల్లలుంటే అందరికీ అమ్మ ఒడి ఇస్తామన్నారు. ప్రస్తుతం అమ్మ ఒడి, జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. మహిళలను ఏ ముఖం పెట్టుకొని సీఎం జగన్ ఓట్లు అడుగుతారు ?విద్యుత్, గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాల ధరలు పెంచారు. వంద సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేసిన దేశంలోనే ఏకైక వ్యక్తి జగన్. బీసీ సోదరుల వెన్నెముక విరగొట్టారు. బీసీ రిజర్వేషన్లలో 10 శాతం కోతపెట్టారు. కోత పెట్టిన రిజర్వేషన్లను తిరిగి తీసుకువస్తాం. దామాషా ప్రకారం కార్పొరేషన్ ద్వారా రుణాలిప్పిస్తాం. బీసీలపై 26వేల దొంగ కేసులు పెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. ఎస్సీలకు నిలిపివేసిన 27 సంక్షేమ కార్యక్రమాలను తిరిగి అమలు చేస్తాం. మైనార్టీల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తాం'' అని లోకేశ్ వెల్లడించారు. జనసంద్రంగా జమ్మలమడుగు : జమ్మలమడుగు జనసంద్రంగా మారింది. టీడీపీ నేత నారా లోకేశ్ ను చూసేందుకు మహిళలు, వృద్ధులు, రైతులు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేశ్‌కు ప్రజలు అభివాదం చేశారు. ప్రతి ఒక్కరినీ కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ యువనేత భరోసా ఇస్తున్నారు. జమ్మలమడుగు శివారు క్యాంప్ సైట్ నుండి 111వ రోజు యువగళం పాదయాత్ర లోకేశ్ ప్రారంభించారు. ఈ నెల 23న లోకేశ్ పాదయాత్ర జమ్మలమడుగు మండలంలోని పెద్దముడియం మండలం చేరింది. 24, 25 తేదీల్లో లోకేశ్ పాదయాత్ర నిర్వహించారు. రాజమండ్రిలో జరిగిన మహానాడు కారణంగా నాలుగురోజులు పాదయాత్రకు విరామం ఇచ్చారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో సోమవారం సాయంత్రం కడప విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుంచి ఆయన రోడ్డుమార్గాన జమ్మలమడుగు శివారులో ఏర్పాటు చేసిన విడిదికేంద్రానికి చేరుకుని బస చేశారు

# మహిళల అవసరాలకు తగినన్ని నిధులు రుణాలుగా ఇవ్వండి

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, మహిళలు చిన్న తరహా నుంచి పెద్ద పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. మహిళలకు వారి అవసరాలకు తగినన్ని నిధులను బ్యాంకులు రుణాలుగా ఇవ్వాలి. వీలైనంత వరకు మహిళలకు ఇచ్చే రుణాల నిబంధనలను సడలించండి. వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా ఉండేలా చూడండి. సాధ్యమైనంత వరకు సర్వీసు చార్జీలు లేకుండా చూడండి. అంటూ బ్యాంకర్లకు సూచించారు. అలాగే దేశంలో అత్యధికంగా మహిళల ద్వారానే 98శాతం రికవరీ ఉంది. దేశంలో 57శాతం మహిళలకు రుణాలు అందుతుంటే, మన రాష్ట్రంలో 76శాతం రుణాలు మహిళలకే ఇస్తున్నం. సగటున ఒక్కో డ్వాక్రా సంఘానికి రూ.5,56,556 రుణాలుగా అందించాం. అని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 32 జిల్లాల్లో 98శాతం మహిళలు భాగస్వాములుగా డ్వాక్రా సంఘాలు పని చేస్తున్నాయి. 553 మండల సమాఖ్యలు, 4,30,358 స్వయం సహాయక సంఘాలలో 46,46,120 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. స్వయం సహాయక సంఘాల రుణ నిలువ ఈ ఏడాది 2023 మార్చి 31 నాటికి రూ.3,924.50 కోట్లుగా ఉంది. అని మంత్రి తెలిపారు. 201415 ఏడాది 3,738 కోట్లు రుణాలుగా ఇస్తే, 202223 ఏడాది 12,722 కోట్ల రుణాలు ఇచ్చాం. అంతకు ముందు తిరిగి ఇచ్చే చెల్లించే రుణాలతో పోలిస్తే, పొందే రుణాల విలువ పెరుగుతున్నది. రుణాలు తీసుకుని అభివృద్ధి చెందే స్థోమత పెరుగుతున్నది. ఈ మేరకు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 3,500 కోట్ల మేర రుణ విలువ పెరిగింది. మహిళలు ఆర్థిక, ఆదాయాన్నిచ్చే కార్యకలాపాలు కూడా పెరిగాయన్నది వాస్తవం. అని మంత్రి ఎర్రబెల్లి అన్నారు.

అంతేగాకుండా, ప్రతి ఏడాది వినిమయ ఖర్చుల నుండి పెట్టుబడి ఖర్చుల శాతం పెరుగుతున్నది. గత ఏడాదిలో వినిమయ ఖర్చులు 12శాతం మాత్రమే ఉండగా, అంటే 88శాతం రుణాలుగా తీసుకుని, ఆదాయాన్నిచ్చే కార్యకలాపాలకు వినియోగించడం జరిగింది. 201415 సంవత్సరంలో మహిళా పంఘాలు బ్యాంకుల నుండి రూ.3,500 కోట్ల రుణాలు పొందేవి. క్రమేణా పెరుగుతూ 3 రెట్లకు చేరుకుని గత ఆర్థిక సంవత్సరంలో రూ.12,700 కోట్లకు చేరింది. అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. 201415లో నిరర్థక ఆస్తులు 8.8శాతంగా ఉండేది. ఇది క్రమేపీ తగ్గుతూ మార్చి 31, 2023 నాటికి 1.62శాతానికి చేరుకుంది. బ్యాంకులు ఇచ్చే మిగతా ఏ రుణాలతో పోల్చినా, స్వయం సహాయక సంఘాల నిరర్థక ఆస్తులు చాలా స్వల్పం. దీని వల్ల బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ఉత్సాహం కనబరుస్తూ ముందుకు వస్తున్నాయి. 2022 మార్చి 31 నుండి 2023 మార్చి 31 నాటికి ఏడాదిలో 16.5శాతం అప్పు నిలువ పెరిగింది.అని మంత్రి దయాకర్ రావు తెలిపారు.

**అనేక అంశాల్లో మనమే నెంబర్ వన్**

గ్రామీణ పేద మహిళలను స్వయం సంఘాలలో సభ్యులుగా చేర్చడంలో మన రాష్ట్రంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా ఒక స్వయం సహాయక సంఘానికి సగటున రూ.10లక్షలు అంతకన్నా ఎక్కువ బ్యాంకు రుణం అందించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాం. స్వయం సహాయక సంఘాలకున్న బ్యాంకు రుణ నిల్వలో మరియు ఒక్కొక్క గ్రూపు రుణ నిల్వలో దేశంలో ద్వితీయ స్థానంలో ఉన్నాం. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. రుణాలు తీసుకోవడం, బాగుపడటమే గాకుండా, బ్యాంకింగ్ సదుపాయంలేని చోట్ల మహిళా సంఘాల 680మంది మహిళలకు వారం రోజుల శిక్షణ ఇచ్చి, అందులో 622 మంది మహిళలు (97శాతం)ఐబిఎఫ్ పరీక్ష ఉత్తీర్ణత పొంది, బ్యాంకింగ్ కరెస్పాండెంట్ గా నియమకానికి అర్హత పొందారు. ప్రస్తుతం ఈ మహిళలందరూ గ్రామాల్లో చిన్న చిన్న బ్యాంకింగ్ కార్యకలాపాలు (డిగీ పే సఖి) నిర్వహిస్తున్నారు.దీని మూలంగా ఆ గ్రామంలో బ్యాంకింగ్ సదుపాయం కల్పించడమే గాకుండా, ఈ మహిళలు కమిషన్ ద్వారా ఆదాయం కూడా పొందుతున్నారు. అని మంత్రి వివరించారు. అలాగే మహిళలు పెద్ద ఎత్తున రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కావలాని మంత్రి పిలుపునిచ్చారు.

### రుణాలు ఇచ్చే పద్ధతులను మార్చుకోవాలి

**మహిళల విజయగాథలను చూస్తుంటే మహిళల అవసరాలకు అనుగుణంగా బ్యాంకర్లు మారాల్సిన అవసరం కనిపిస్తున్నది. గత 25 ఏండ్లతో పోలిస్తే, ఇప్పుడు మహిళలు బాగా అభివృద్ధి చెందారు. వారి ఆలోచనల్లో పరిణతి కనిపిస్తున్నది. పలువురు మహిళలు తమ విజయ గాథలను వివరిస్తుంటే ఆశ్చర్యంగా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. మనం విన్నది కొందరి గురించే... ఇంకా వినాల్సింది ఎంతో ఉందన్నారు. ఒక్క బేనిషాన్ విషయంలోనే కేవలం 4 ఏండ్లల్లో మహిళలు 100 కోట్ల రూపాయల వ్యాపారం చేశారని అభినందించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందితే, ఆ కుటుంబమే గాక, రాష్ట్రం, దేశం కూడా బాగుపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ మహిళా సంఘాల మహిళలు అనిత, మంజుల, లలిత, సంతోష లు తమ అనుభవాలను, విజయగాథలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఐ ప్రతినిధి అమిత్, నాబార్డు సీజీఎం సుశీల చింతల, అనిల్ కుమార్, సెర్ప్ డైరెక్టర్ వై.ఎన్.రెడ్డి, సెర్ప్ లోని వివిధ విభాగాల డైరెక్టర్లు, వివిధ సంఘాల మహిళలు, అధికారులు, డిఆర్ డిఓలు, ఎపిడిలు, తదితరులు పాల్గొన్నారు.**

# దక్షిణాదికి తీవ్ర అన్యాయం

**(మొదటిపేజీ తరువాయి)**

జనాభాను నియంత్రించిన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు తమ ప్రగతిశీల విధానాలకు తీవ్రంగా శిక్షించబడుతున్నాయని మంత్రి కేటీఆర్ వెల్లడిరచారు. కేవలం జనాభా నియంత్రణ మాత్రమే కాకుండా అన్ని రకాల మానవాభివృద్ధి సూచీల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని చెప్పారు. కేవలం 18 శాతం జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు 35 శాతం జాతీయ స్థూల జాతీయోత్పత్తికి నిధులు అందిస్తున్నాయని తెలిపారు. జాతీయ ఆర్థిక అభివృద్ధికి, దేశ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అసంబద్ధమైన లోక్‌సభ డిలిమిటేషన్ విధానం వల్ల భవిష్యత్తులో తమ ప్రాధాన్యత కోల్పోరాదని చెప్పారు. తమ ప్రగతిశీల విధానాలకు లబ్ధిపొందాల్సిన చోట తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న దక్షిణాది రాష్ట్రాలు వాణిని వినిపించాల్సిన అవసరం ఉన్నదని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న అన్యాయంపైన నాయకులు, ప్రజలు గళమెత్తాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

# అన్నదాతలు మళ్లీ ఆగం

**(మొదటిపేజీ తరువాయి)**

అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, గాల్ల, బయ్యారం, కేసముద్రం, నెల్లికుదురు మండలాల్లో ఈదురుగాలులతోకూడిన వాన కురిసింది. ఇక ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి, చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేటలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎడతెరపిలేకుండా వర్షం కురువడంతో వర్షంతో పలుచోట్ల రోడ్లు జలమయమయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురుగాలుల ధాటికి రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. రోహిణి కార్తె కావడంతో ఎండ, వడగాల్పుల తీవ్రత ఉన్నప్పటికీ ఉపరితల ఆవర్తన ద్రోణి కొనసాగుతున్నదని, దీంతో రాబోయే 3 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిరచింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు భద్రాద్రి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు కురిసే అవకాశం ఉండగా, ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి శనివారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఇదిలావుంటే తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరారు. జగిత్యాల జిల్లాలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ హైవేపై రైతులు ఆందోళనకు దిగారు. వెల్గటూర్ మండలం పాశీగామ రైతులు రోడ్డు పై బస్తాలు వేసి మొలకెత్తిన ధాన్యం పోసి నిరసన తెలిపారు.రోడ్డుపై బైఠాయించడంతో కరీంనగర్ మంచిర్యాల హైవేపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని రెండు నెలలు అవుతున్నా ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులు. గత మూడు రోజుల క్రితమే తిమ్మాపూర్ సొసైటీ ముందు నిరసన తెలిపిన రైతులు మళ్ళీ ఇవాళ రోడ్డు పై బైఠాయించారు. ఇథనాల్ ప్రాజెక్టు రద్దు కోసం ఆందోళనలు చేసినందుకే కక్ష కట్టి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ఎమ్మార్వోతో రైతులు వాగ్వాదానికి దిగారు.

# అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్ట..

**వరంగల్,విశాల భారతి:**

శ్రీ సీతాసుందర రామచంద్రస్వామి దేవాలయంలో సీతా రామచంద్ర లక్ష్మణ, భక్తాంజనేయ, గణపతి నంది నవగ్రహ పాండురంగ విగ్రహాల పున ప్రతిష్ట తో పాటు శిలా ధ్వజస్తంభ మహా ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు మైలారంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుతున్నాయి. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ మహోత్సవ కార్యక్రమానికి (ఎస్ఆర్ఆర్) శ్రీ రాజరాజేశ్వరి ఇన్ఫ్రా గ్రూప్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవతామూర్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ని స్వీకరించారు. అనంతరం పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సేవలోని తృప్తి ఉంటుందని భావనతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా అన్నదానంతోపాటు అనేక కార్యక్రమాల పాలుపంచుకున్నట్లు చెప్పారు. సమాజం మనకు అన్ని విధాలుగా సహకరించినప్పుడు ఆ సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చినప్పుడే సేవ అవుతుందన్నారు.



పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



బుధవారం జరుగు మహా అన్నదానం కార్యక్రమానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న లేతకుల రంగారెడ్డి,సుధాకర్ రెడ్డి,అన్నదాత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి.



మంగళవారం భక్తులకు ప్రసాదంతో కూడిన భోజనాన్ని అందించే కార్యక్రమంలో కమిటీ సభ్యులు

# ప్రపంచ దేశాలకు మోదీ ది బాస్



**(మొదటిపేజీ తరువాయి)**

అందుకే ఆస్ట్రేలియా ప్రధాని సహా యావత్ ప్రపంచమంతా మోదీ ది బాస్ అంటూ కీర్తిస్తున్నాయి. పపువా న్యూగినియా ప్రధాని ఏకంగా మోదీకి పాదాభివందనం చేయడమే ఇందుకు నిదర్శనం''అని పేర్కొన్నారు.

''మోదీ హయాంలో 74 ఎయిర్ పోర్టులను నిర్మించి చౌక ధరకే సామాన్యులు కూడా విమాన ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించారు. 9 ఏళ్లలో 53 వేల కి.మీలకుపైగా రోడ్లను విస్తరించారు. ప్రపంచ స్థాయికి అనుగుణంగా 20 వందే భారత్ రైల్వేలను. 15 మెట్రో రైళ్లను ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. అందులో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా ఉంది. రైల్వే లైన్లను ఆధునీకకరించారు. కరీంనగర్ -వరంగల్ రైల్వే లైన్, మహబూబ్ నగర్ - విశాఖపట్నం రైల్వే లైన్ మంజూరయ్యాయి. గతంలో 7 ఎయిమ్స్ ఉంటే.. మోదీ హయాంలో 15 ఎయిమ్స్ ను కొత్తగా ఏర్పాటు చేశారు. అందులో తెలంగాణలో ఒకటుంది. 7 కొత్త ఐఐటీలతో పాటు పెద్ద ఎత్తున వర్శిటీలను ఏర్పాటు చేశాం. పీఎం గతిశక్తి



పేరిట పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. 1.90 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. ఫలితంగా ఆర్థిక ప్రగతిలో 10 స్థానంలో ఉన్న భారత్ నేడు ఇంగ్లాండ్ ను అధిగమించి 5వ స్థానానికి చేరుకుంది.''అని వివరించారు. ''యెమన్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, సూడాన్ లో ఉన్న దాదాపు 20 వేల మందిని భారత ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోవిడ్ సందర్భంగా విదేశాల్లో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న 2.97 కోట్ల మందిని స్వదేశానికి సురక్షితంగా తీసుకొచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. ఈ నేపథ్యంలోనే జీ20 దేశాలకు భారత్ నాయకత్వం వహిస్తుండటం మనందరికీ గర్వకారణం''అని అన్నారు. పేదల విషయానికొస్తే.... ''పీఎం అవాస్ యోజన కింద 3.5 కోట్ల మంది ఇండ్లను నిర్మించారు. దేశవ్యాప్తంగా 11 కోట్ల 72 లక్షల మందికి టాయిలెట్లను నిర్మించారు. జల్ జీవన్ మిషన్ కింద 12 కోట్ల ఇండ్లకు నల్లాల ద్వారా శుద్ధ మంచినీరు అందించారు. ఉజ్వల యోజన కింద 9 కోట్ల 60 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద కోవిడ్ సమయంలో 80 కోట్ల మందికి ప్రతినెలా ఉచితంగా రేషన్ అందించారు''అని పేర్కొన్నారు. ''బ్యాంకు ఖాతాలు లేని 78 కోట్ల 50 లక్షల మంది నిరుపేదలకు జీరో బ్యాలెన్స్ తో 'జన్ ధన్ యోజన ఖాతా' తెరిపించడంతో వారంతా ఏటా 2 లక్షల కోట్ల విలువైన ట్రాన్సాక్షన్స్ జరుపుతున్నారు. గతంలో ప్రభుత్వం రూపాయి విడుదల చేస్తే లబ్దిదారుడి వద్దకు వచ్చే సరికి 15 పైసలే అందేవి. రూపాయికి 85 పైసల అవినీతి జరిగేది. మోదీ హయాలో డీబీటీ విధానాన్ని తీసుకొచ్చి లబ్దిదారుల ఖాతాల్లోనే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే నగదును జమ చేస్తున్నారు. తద్వారా అవినీతిని పూర్తిగా నిర్మూలించారు'' అని వివరించారు.

''ప్రపంచంలోనే అత్యధిక పెద్దదైన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టి రూ.5 లక్షల వరకు ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. ప్రపంచ దేశాలు ఈ పథకాన్ని ఆదర్శంగా తీసుకుని అధ్యయనం చేస్తున్నారు.జన ఔషధి కేంద్రాల ద్వారా 9 వేల 3 వందలకుపైగా రకాల మందులను చౌక ధరకే అందిస్తున్నారు. రూ.6338 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి రైతులకు కొరత లేకుండా ఎరువులు అందిస్తున్నారు. పెద్ద ఎత్తున సబ్సిడీపై ఎరువులను రైతులకు అందిస్తున్నారు. కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతుల అకౌంట్లో నేరుగా రూ. 6 వేల జమ చేస్తున్నారు''అని తెలిపారు. మహజన్ సంపర్క్ అభియాన్ సందర్భంగా గడప గడపకూ ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా రాబోయే నెల రోజులపాటు మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను బండి సంజయ్ వివరించారు. అనంతరం జిల్లా మహిళా మోర్చా నేతలతోనూ బండి సంజయ్ సమావేశమై మహిళా అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.

## మా పతకాలను గంగా నదిలో విసిరేస్తాం

**(మొదటిపేజీ తరువాయి)**

వీరు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారు. వీరికి రైతు సంఘాలు కూడా మద్దతు ప్రకటించాయి.సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా, వినేష్ ఫోగట్ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, రెజ్లర్లు మంగళవారం సాయంత్రం 6 గంటలకు హరిద్వార్‌లోని గంగా నదిలో తమ పతకాలను నిమజ్జనం చేస్తారని చెప్పారు. ఈ పతకాలు తమ ప్రాణమని, తమ ఆత్మ అని చెప్పారు. వీటిని గంగా నదిలోకి విసిరేసిన తర్వాత జీవించి ఉండటంలో అర్థం లేదన్నారు. వీటిని గంగా నదిలో కలిపేసిన తర్వాత తాము ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని చెప్పారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమను "మా బిడ్డలు" అని అంటూ ఉంటారని, కానీ ఆయన కూడా తమ పట్ల ఎటువంటి శ్రద్ధ చూపించడం లేదని ఆరోపించారు. తమను అణచివేస్తున్న బ్రిజ్ భూషణ్‌ను నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారన్నారు. ఆయన తళతళ మెరిసే తెల్లని దుస్తుల్లో ఫొటోలకు ఫోజులిచ్చారని మండిపడ్డారు. ఆ కాంతిలో తాము వెలిసిపోయామన్నారు.రెజ్లర్లు ఆదివారం నూతన పార్లమెంటు భవనంవైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఢిల్లీ పోలీసులు వీరిని అడ్డుకున్నారు. వినేష్ ఫోగట్, బజ్రంగ్ పూనియా, సంగీత ఫోగట్, సాక్షి మాలిక్, తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

## సికింద్రాబాద్ టు నాగ్‌పూర్ మధ్య వందేభారత్

**(మొదటిపేజీ తరువాయి)**

డిమాండ్ కారణంగా ఈ రైళ్లలో రిజర్వేషన్లు నిండిపోతున్నాయని దక్షిణ మధ్య రైల్వే (అఖీ) తెలిపింది. ఈ రెండు సర్వీసులు విజయవంతం కావడంతో వచ్చే కొద్ది నెలల్లో సికింద్రాబాద్ ` నాగ్‌పూర్ మధ్య వందే భారత్ రైలును ప్రవేశపెట్టాలని భారతీయ రైల్వే యోచిస్తున్నట్లు తెలిస్తోంది. భారతీయ రైల్వే అఖీ అధికారులతో కలిసి ఈ సేవలను ఎ`లాన్ చేస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్, నాగ్‌పూర్ మధ్య ఇప్పటికే దాదాపు 25 రైళ్లు నడుస్తున్నాయి. రెండు నగరాలు వాణిజ్య, వ్యాపార కేంద్రాలు. అయితే, అన్నీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, సూపర్‌ఫాస్ట్ రైళ్లు కాదు. రెండు నగరాల మధ్య చాలా వాణిజ్యం జరుగుతుంది. సాధారణ ప్యాసింజర్ రైళ్ల ప్రయాణ సమయం సుమారు 10 గంటలు. అదే వందే భారత్ రైలు ఆ ప్రయాణ సమయాన్ని 6.30 గంటలకు తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. సికింద్రాబాద్, నాగ్‌పూర్ మధ్య దూరం దాదాపు 581 కి.మీ. సాధారణంగా ఈ దూరాన్ని అధిగమించడానికి 10 గంటలు పడుతుంది. ఇప్పుడు భారతీయ రైల్వే కొత్త వందే భారత్ రైలును ప్రవేశపెట్టడం ద్వారా సమయాన్ని 10 గంటల నుండి 6.30 గంటలకు తగ్గించడానికి ప్రయత్నిస్తోంది. సికింద్రాబాద్ నుంచి కాజీపేట, రామగుండం, సిర్పూర్ ఖగజ్ నగర్, బల్లార్షా మీదుగా ఈ రైలును నడపాలని భావిస్తున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నాగ్‌పూర్ నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుని తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 8 గంటలకు నాగ్‌పూర్ చేరుకునే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలె

**హైదరాబాద్, విశాల భారతి:**

ప్రతి మనిషికి స్వేచ్ఛ కావాలి అలానే పక్షులు జంతువులకు స్వేచ్ఛ అవసరమే. అలాంటిది వాటిని బంధించడం సరికాదు అంటూ పెట స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో వినూత్న నిరసన చేపట్టారు. పందిరం లాంటి స్టాండ్ లోకి తెల్లటి వస్త్రాలతో పక్షి వేషధారణతో యువతి లోపల ఉండి పక్షులను స్వేచ్ఛగా ఎగరానిద్దామంటూ తనను తాను బంధించుకుని నిరసన తెలిపింది. పక్షులుగా ఎగరాలని మనుషులు కోరుకున్నప్పుడు పక్షులను మాత్రం బంధించడం సరికాదు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. వాటికి స్వేచ్ఛ ఇవ్వాలి వాటికోసం ఆహారం అందించాలి.

# 30 సంవత్సరాలకు పై బడిన తాటి చెట్లు

- ఉపాధి పొందుతున్న గీత కార్మికులు
- ఉదయం నుంచే బారులు తీరుతున్న జనం



**ఆర్మూర్- విశాలభారతి :** నిజామాబాద్ జిల్లాలోని నందిపెట్ మండలంలోని చౌడమ్మ కొండూరు శివారులో గల తాటి చెట్లు బై ఫాస్ రోడ్ కు పక్కన ఉండటంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు తాటి కల్లు తాగటానికి ఉదయం నుండే వస్తారు,గీత కార్మికులకు ఉపాధి పొందుతున్నారు ,ముఖ్యంగా సీజన్ ను బట్టి కల్లు కు పేర్లు ఉన్నాయి పర్పుల కల్లు, పొద్దడ్,పండు కల్లు అని పిలుస్తారు. తాటి కల్లు ని తాగితే ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో కాన్సర్ ను అరికట్టే విధంగా కర్బో హైడ్రేట్స్ లాంటివి ఉండటం వలన షుగర్ వ్యాధులను కూడా తగ్గించే గుణాలు ఉంటాయని చెప్తారు పొటాషియం అధికంగా ఉండటంతో యూరిన్ రావడానికి తోడ్పడుతుంది దీనివలన గుండె ఆరోగ్యంగా ఉండడానికి బిపి కంట్రోలు చేస్తుంది గ్రామాల్లో ఎండాకాలం వచ్చిందంటే తాటి కల్లు తాగటానికి వెళ్తారు.

**కల్లు గీసే కార్మికులకు భద్రత కరువు**

తాటి కల్లు తియ్యడం కొరకు చెట్లు ఎక్కే గీత కార్మికులకు భద్రత లేదని ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం భద్రత కల్పించి ఆదుకోవాలని మరియు ఇప్పటి తరం వారు చెట్లు ఎక్కడానికి సుముఖంగా లేరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాబోయే రోజులలో చెట్లు ఎక్కకపోతే కల్లు దొరికే పరిస్థితి ఉండదని అంటున్నారు.

**ప్రభుత్వం గుర్తించాలి**

చెట్లను ఎక్కడం కష్టం తో కూడుకున్న పని మేము రోజు ఎక్కడంతో అలవాటు అవుతుంది పట్టు తప్పి తే ప్రమాదం ఏదైనా జరిగితే ప్రాణాలు పోయే అవకాశం ఉంది కావున ప్రభుత్వం గుర్తించి బీమా సదుపాయం కల్పించాలి.

**భరోసా లేని జీవితాలు**

తాటి చెట్లు చూడడానికి అందంగానే ఉంటాయి కానీ దాదాపుగా 60 అడుగుల ఎత్తులో ఉంటాయి చెట్లు ఎక్కే వారికి ప్రభుత్వం భీమా సౌకర్యాన్ని కల్పించి ఆదుకోవాలి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను పొందలేకపోతున్నారు.



# జగన్ ది విధ్వంస పాలన

### టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్

**విశాలభారతి, ఏపీ:** వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అధికారంలోకి రాగానే ప్రజా వేదిక కూల్చివేతకు ఆదేశాలు ఇస్తూ 'ఫస్ట్ డిమాలిషన్ విల్ స్టార్ట్ ఫ్రం దిస్ బిల్డింగ్' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. ''వైఎస్ జగన్ మొదట చెప్పిన విధ్వంస విధానాన్నేవైసీపీ ప్రభుత్వం నిత్యం పాటిస్తోంది. మొదటి రోజు ప్రజా వేదిక కూల్చివేత నిర్ణయంతో రాష్ట్ర విధ్వంసం మొదలైంది. నాలుగేళ్లు పూర్తి చేసుకుని 5వ ఏట అడుగు పెట్టిందని చంద్రబాబు ట్వీట్ చేశారు. సీఎంగా జగన్ ఇచ్చిన తొలి ఆదేశాలు, ప్రజా వేదిక కూల్చివేత దృశ్యాలు ఉన్న వీడియోను చంద్రబాబు తన ట్వీట్ కు జత చేశారు.

# మాది త్యాగాల పార్టీ



**నిజామాబాద్, విశాల భారతి:**గత 22 ఏళ్లుగా ప్రజల కోసమే బిఆర్ఎస్ పనిచేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అనేక మంది కార్యకర్తలు పార్టీ కోసం జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. మక్లూర్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డితో కలిసి కవిత పాల్గొన్నారు. ఒకప్పుడు గులాబీ కండువా కప్పుకుంటే ఎగతాళి చేసేవారని. కానీ, ఇప్పుడు గులాబీ కండువా కప్పుకున్నందుకు గర్వపడుతున్నామన్నారు. కార్యకర్తల త్యాగఫలమే కాళేశ్వరం జలాలు అని కవిత పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్యం, కర్తవ్యం అని కవిత స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఎవ్వరూ చేయలేనన్ని మంచి పనులను సీఎం కేసీఆర్ చేసి చూపించారని, జరిగిన అభివృద్ధిని, అందిస్తున్న పథకాల గురించి ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. స్థానిక ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గత ఎన్నికల్లో కంటే అధిక మెజారిటీతో వచ్చే ఎన్నికల్లో గెలుస్తారన్న విశ్వాసం ఉందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో జీవన్ రెడ్డి మీద ఎవరైనా పోటీ చేయాలనుకుంటే మైసమ్మ ముంగట మేకపోతు ను కట్టేసినట్టే అవుతుందని తెలియజేశారు. కాబట్టి ఇతర పార్టీల నేతలు గెలిచే అవకాశం లేనందుకు ఆశలు వదిలేసుకుంటే మంచిదని సూచించారు. ఒకప్పుడు ఇదేమి పార్టీ అని అవహేళన చేశారని, కానీ ఇప్పుడు అదే గులాబీ పార్టీ ఇంటికి మూడు పథకాలు అందించే స్థాయికి ఎదిగిందన్నారు. పది మందికి సాయం చేశామంటే ఆ రోజు రాజకీయ నాయకులకు ప్రశాంతంగా నిద్రపడుతుందన్నారు. 'మీరు చేసిన త్యాగం ఇవాళ తెలంగాణలో ఇస్తున్నటువంటి ప్రతీ పథకం. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చిందించినటువంటి స్వేదం? చెరువుల్లో కనిపిస్తున్న మంచినీటి చుక్కలు. బీఆర్ఎస్ కార్యకర్తల త్యాగం ? ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టు రూపంలో తెలంగాణ మొత్తానికి నీటి కుండలాగా తరతరలాకు ఆదుకునే ప్రాజెక్టు. మనది ఉట్టి రాజకీయ పార్టీ కాదు. ఎంతో కష్టంతో, కోపంతో, ఆవేదనతో , ప్రేమతో పుట్టుకొచ్చిన పార్టీ. ప్రజలను బాగు చేయాలని భావించిన పార్టీ మనది ' అని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్లలో దేశంలో ఎవ్వరూ చేయనన్ని మంచి పనులు బీఆర్ఎస్ పార్టీ చేసి చూపెట్టిందని స్పష్టం చేశారు. మరింత బాధ్యతగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. మనకు ఇతర రాజకీయ ఆలోచనలు లేవని, ప్రజలకు మంచి చేయాలన్నదే ప్రధాన ఆలోచన అని స్పష్టం చేశారు. తెలంగాణకు బాగుపడాలని కోరుకునేవాళ్లమని కవిత చెప్పారు.రెండు దశాబ్దాల నుంచి ప్రజల్లో ఉన్న నాయకులు ఈ మండలంలో ఉన్నారని కవిత గుర్తు చేశారు. అనేక మంది కార్యకర్తలు, నాయకులు గులాబీ కండువాకు అంకితమయ్యారని కొనియాడారు. తమ పార్టీ విస్తరిస్తోందని, ప్రజలకు మంచి జరగాలన్నది మొదటి ఉద్దేశమని, మనకు పదవులు రావడం అన్నది రెండో ఉద్దేశమని అన్నారు. సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని, తెలంగాణ ప్రజల ఆశయాలను, అమరవీరుల త్యాగాలను, జయశంకర్ సార్ స్ఫూర్తిని తీసుకొని ముందుకెళ్తున్న పార్టీ బీఆర్ఎస్ అని, ఇటువంటి పార్టీలో ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని, మంచి పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి పని అయిపోయిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా మారిందన్నారు.లక్షా 33 వేల మంది బీడీ కార్మికులకు నిజామాబాద్ జిల్లాలో పెన్షన్ అందుతోందని, కాబట్టి ప్రత్యేకించి బీడీ కార్మికుల కోసం ఈఎస్ఐ ఆస్పత్రిని నిర్మించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆస్పత్రిని నిర్మిస్తే కామారెడ్డి ప్రాంతంలో ఉన్న కార్మికులకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు నిజామాబాద్ లో పెద్ద సంఖ్యలో ఉంటారని, వారికి బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు.

# నల్లగొండలో 12 సీట్లు మళ్లీ గెలుస్తాం

**నల్లగొండ, విశాల భారతి :** సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్ర వ్యవసాయ ముఖచిత్రమే మారిపోయిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దేశానికి ధాన్యాగారం అయ్యిందని అన్నారు. దీని వెనక కెసిఆర్ కృషి, తపన ఉందన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని సబ్బండవర్గాలు, సకల జనులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో లబ్ధిజరిగిందన్నారు. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కాంగ్రెస్ వాళ్లు అసూయతో రగిలిపోతున్నారని విమర్శించారు. అందుకే రాష్ట్ర అవతరణ ఉత్సవాలపై అవాకులు చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నల్లగొండ జిల్లాలో 12 మంది ఎమ్మెల్యే స్థానాలను బీఆర్ఎస్ మళ్లీ కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేండ్లలోనే వ్యవసాయ ముఖచిత్రం మారిపోయిందని చెప్పారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగులు చాలా సంతోషంగా ఉన్నారని, దేశంలో అత్యధిక జీతాలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ అన్నారు. ఇప్పటికు 1.5 లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తయిందని వెల్లడిరచారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని కాంగ్రెస్, బీజేపీలు పగటి కలలు కంటున్నాయని ఎద్దేవాచేశారు. దేశ ప్రజలు కూడా కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని, కేసీఆర్ అంటేనే భరోసా అని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. జూన్ 2 నుంచి 22 రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల విడుదల

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. గత మార్చి ఏప్రిల్ మధ్య కాలంలో ఈ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ తుది రాత పరీక్షల్లో 84.06 శాతం మంది అర్హత సాధించినట్లు టీఎస్ఎల్‌పీఆర్‌బీ మంగళవారం (మే 30) ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ పోస్టులకు సంబంధించి తుది రాత పరీక్ష రాసిన అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను టీఎస్ఎల్‌పీఆర్‌బీ వెబ్‌సైట్‌లో మే 30న రాత్రి నుంచి అందుబాటులో ఉంచనున్నారు. ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఫలితాలను త్వరలోనే అందుబాటులో ఉంచనున్నట్లు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ప్రకటించింది.

ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ సివిల్, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు 98,218 (90.90 శాతం), ఎస్‌సీటీ ఎస్ఐ సివిల్ పోస్టులకు 43,708 (75.56 శాతం), ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ ఐటీ అండ్ సీవో ఉద్యోగాలకు 4,564 (74.84 శాతం), ఎస్‌సీటీ ఎస్ఐ ఐటీ అండ్ సీవో పోస్టులకు 729 (23.40 శాతం), ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ డ్రైవర్, డ్రైవర్ ఆపరేటర్ ఉద్యోగాలకు 1,779 (89.53 శాతం), ఎస్‌సీటీ ఏఎస్ఐ ఎఫ్‌పీబీ ఉద్యోగాలకు 1,153 (77.54 శాతం), ఎస్‌సీటీ ఎస్ఐ పీటీవో ఉద్యోగాలకు 463 (79.97 శాతం), ఎస్‌సీటీ పీసీ మెకానిక్ పోస్టులకు 238 (82.07 శాతం) మంది అర్హత సాధించారు.

వెబ్‌సైట్‌లో అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు..

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష రెస్పాన్స్ (ఓఎంఆర్) షీట్లను మే 30న రాత్రి నుంచి అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థుల స్కానింగ్ ఓఎంఆర్ షీట్లతోపాటు, పరీక్షల ఫైనల్ కీలను కూడా అందుబాటులో ఉంచనున్నారు. దీనిపై అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే ఈమెయిల్: support@tslprb.in లేదా 93937 11110/ 93910 05006 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.


**రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు అవకాశం..**

అభ్యర్థుల మార్కులు మే 30 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని టీఎస్ఎల్‌పీఆర్‌బీ వెల్లడించింది. ఫైనల్ కీ, ఓఎంఆర్ షీట్లు వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2,000, ఇతర కమ్యూనిటీలు, నాన్ లోకల్ అభ్యర్థులు రూ.3,000 చెల్లించి రీ కౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకోవచ్చు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ ప్రక్రియ జూన్ 1న ఉదయం 8 గంటల నుంచి జూన్ 3న రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.

**దరఖాస్తుల సవరణకు అవకాశం..**

అభ్యర్థులు దరఖాస్తు సమయంలో నమోదుచేసిన వివరాల్లో మార్పులు చేసుకునేందుకు పోలీసు నియామకమండలి అవకాశం కల్పించింది. అభ్యర్థుల తుది మెరిట్ జాబితా వెల్లడి తర్వాత సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో వివరాలను సవరించుకునే వెసులుబాటు కల్పించింది. అభ్యర్థులు తమ కమ్యూనిటీ, వయసు, స్థానికత్వం, ఎక్స్‌సర్వీస్‌మెన్ స్టేటస్, అకడమిక్ క్వాలిఫికేషన్ తదితర వివరాలను సవరించుకోవచ్చు

# మిగులు విద్యుత్ దిశగా తెలంగాణ



**భూపాలపల్లి, విశాల భారతి** ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రాష్ట్రం విద్యుత్ కొరత నుంచి మిగులుకు చేరుకోబోతుందని టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో రూ కోటి వ్యయంతో నూతనంగా నిర్మించిన పర్యవేక్షక ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ విద్యుత్ ప్రగతి భవన్ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి కరెంట్ వినియోగం సగటున 1136 యూనిట్లు కాగా నేడు 2140 యూనిట్లకు చేరుకుందని వివరించారు. రాష్ట్రం ఏర్పడక ముందు రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. పగలుమూడు గంటలు, రాత్రి మూడు గంటల కరెంట్ వల్ల రైతులు పొలాలవద్దే పడుకునేవారని , పాము, తేళ్ల కాటుకు, కరెంటు ప్రమాదాలకు లోనయ్యేవారని వివరించారు. అప్పటి పరిస్థితి నేడు లేదని, అందరికీ నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో హైదరాబాద్‌లో అందిస్తున్న మాదిరిగా నాణ్యమైన విద్యుత్‌ను మారుమూల ప్రాంతాలకు కూడా ఇస్తున్నామని వెల్లడిరచారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి కరెంట్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్లపై రూ. 97,500 కోట్లు పెట్టుబడి పెట్టిందని తెలిపారు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబూషన్ నెట్ వర్క్ కోసం 40 వేల కోట్లు వెచ్చించడడం వల్ల నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. భూపాలపల్లి సెకండ్ స్టేజ్ కింద 600 మెగావాట్ల ప్రాజెక్టును చేపట్టి ఏడాదిలోపు పూర్తి చేసి సీఎం కేసీఆర్ జాతికి అంకితం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చేనాటికి 7778 మెగావాట్ల కెపాసిటీ ఉండగా నేడు 18,565 మెగావాట్ల కెపాసిటీ వరకు పెంచామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు అవసరమయ్యే విద్యుత్ ఇచ్చే స్థితిలో ఉన్నామని తెలిపారు. వీటితో పాటు పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతలకు అవసరమయ్యే 6500 మెగావాట్ల విద్యుత్ అవసరముంటుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ దూరదృష్టితో మిర్యాల గూడ దామరచర్ల వద్ద 4వేల మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ఉత్పత్తికి రూ. 34 వేల కోట్లతో చేపట్టామని త్వరలో దాన్నికూడ ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎన్పీడీసీఎల్ సీఎండి అన్నమనేని గోపాల్ రావు, జెన్కో,ట్రాన్స్‌కో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో సీఎండీ మొక్కను నాటారు.

# ఐటీ అధికారుల పేరిట బంగారం చోరీ

**హైదరాబాద్, విశాల భారతి :** సికింద్రాబాద్ జ్యుయలరీ షాపు దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఐటీ అధికారుల పేరుతో సికింద్రాబాద్లోని జ్యుయలరీ షాపులో దాదాపు రెండు కిలోల బంగారం దోచుకున్న ముఠాను హైద్రాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని థానేలో జకీర్, రహీమ్, ప్రవీణ్, అక్షయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి సహకరించిన హైదరాబాద్ కు చెందిన మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుంచి చోరీ చేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్లో మే 27వ తేదీన మధ్యాహ్నం భారీ చోరీ జరిగింది. ఐటీ అధికారులమంటూ వచ్చిన కొందరు దుండగులు.. హర్ష జ్యువెలరీ దుకాణంలో 1700 గ్రాముల బంగారం దోచుకుని పరారయ్యారు. శనివారం ఐదుగురు మోండా మార్కెట్లోని హర్ష జ్యువెలరీ దుకాణానికి వచ్చారు. బంగారం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడుతున్నారంటూ మూడో అంతస్తులో ఉన్న దుకాణం యజమాని వద్దకు వెళ్లి బెదిరించారు. దుకాణంలో ఉన్న బంగారం మొత్తం తనిఖీ చేయాలంటూ సిబ్బందిని పక్కన కూర్చోబెట్టారు. ఇక షాపులో 1700 గ్రాముల బంగారానికి సంబంధించిన ఎలాంటి పన్ను చెల్లించలేదని ..దాన్ని స్వాధీనం చేసుకుని పరారయ్యారు. దుకాణ యజమాని ఆ ప్రాంతంలో ఉన్న మిగితా జ్యువెలరీ దుకాణాల యజమానులకు ఐటీ అధికారులు వచ్చి బంగారం తీసుకెళ్లారన్న విషయాన్ని వివరించాడు. అయితే ఐటీ అధికారులు ఇష్టం వచ్చి తనిఖీలు చేయరని.. ముందుగా నోటీసులు ఇస్తారని చెప్పడంతో అవాక్కైన యజమాని.... పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ చోరీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల కోసం 5 ప్రత్యేక బృందాలతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా గాలించారు.

# 19 ఎస్సీ రిజర్వ్డ్ నియోజక వర్గాల్లో గెలుపు జెండలేగరేద్దాం

**హైదరాబాద్ - విశాల భారతి** బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా గారి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జిలతో ఎన్నికల సన్నాహక సమావేశం బిజెపి రాష్ట్ర కార్యాలయం నాంపల్లిలో జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ మోర్చా తెలంగాణ ఇన్చార్జ్, కోలార్ పార్లమెంట్ సభ్యులు మునిస్వామి గారు మాట్లాడుతూ... 19 ఎస్సీ నియోజకవర్గాలలో గెలవడానికి కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మే 30 నుండి జూన్ 30 వరకు జరిగే మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు రాష్ట్రంలోని అన్ని ఎస్సీ కుటుంబాలను విధిగా కలిసి 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం చేయాలన్నారు. అదే విధంగా దళితులకు కేసీఆర్ చేసిన మోసాలపై దళిత వాడలలో విస్తృతంగా ప్రచారం చేసి కేసీఆర్ చేసిన మోసాలను ఎండగట్టాలన్నారు. 19 ఎస్సీ నియోజకవర్గాలలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించి ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారానికై ఆందోళన కార్యక్రమాలు వేగవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బెదిరింపులను దీటుగా ఎదుర్కొవాలని, 19 యస్సీ నియోజకవర్గాలలో బిజెపిని గెలిపించి తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకుందామని వారు అన్నారు.

# సిసోడియాకు షాక్

**న్యూఢిల్లీ - విశాల భారతి** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఆ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం నిరాకరించింది. సీబీఐ దాఖలు చేసిన ఈ కేసులో ఆయన సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని కోర్టు తెలిపింది. జస్టిస్ దినేశ్ కుమార్ శర్మ ఈ తీర్పు ఇచ్చారు..సీబీఐ దాఖలు చేసిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్ సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. సిసోడియా పలుకుబడిగల నేత అని, ఆయన అధికారులను ప్రభావితం చేయగలిగే స్థితిలో ఉన్నారని, సాక్షుల్లో ఎక్కువ మంది ప్రభుత్వోద్యోగులు కాబట్టి, వారిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. సిసోడియాపై ఆరోపణలు చాలా తీవ్ర స్వభావం కలవని తెలిపింది. సౌత్ గ్రూప్ చెప్పినట్లుగా దురుద్దేశంతో ఈ మద్యం విధానాన్ని రూపొందించారని, సౌత్ గ్రూప్‌నకు అనుచిత ప్రయోజనాలను కలిగించే విధంగా దీనిని రూపొందించారని వచ్చిన ఆరోపణలు చాలా తీవ్ర స్వభావం కలవని తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తారనే అంశాన్ని తోసిపుచ్చలేమని తెలిపింది. సిసోడియా, సీబీఐ వాదనలను విన్న తర్వాత మే 11న ఈ తీర్పును రిజర్వు చేసిన సంగతి తెలిసిందే.ఈ కుంభకోణం కేసులో సీబీఐ ఛార్జిషీటులో మనీశ్ సిసోడియాను నిందితునిగా పేర్కొన్న సంగతి తెలిసిందే. రెండు ఫోన్లను తాను ధ్వంసం చేసినట్లు సిసోడియా అంగీకరించారని అనుబంధ ఛార్జిషీటులో సీబీఐ తెలిపింది.మనీశ్ సిసోడియాను సీబీఐ ఫిబ్రవరి 26న అరెస్టు చేసింది. ఆయన ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. సీబీఐ కేసులో ఆయన బెయిలు దరఖాస్తును స్పెషల్ జడ్జి మార్చి 31న తిరస్కరించారు. ఈడీ కేసులో ఆయన బెయిలు దరఖాస్తును ట్రయల్ కోర్టు ఏప్రిల్ 28న తోసిపుచ్చింది. ఈడీ కేసులో ఆయన బెయిలు దరఖాస్తు హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.సీబీఐ కేసులో రెగ్యులర్ బెయిలు కోసం దరఖాస్తు చేసిన సిసోడియా డబ్బుకు సంబంధించిన ఆధారాలేవీ దొరకలేదని వాదించారు. అయితే సీబీఐ వాదనలు వినిపిస్తూ, ఇది చాలా లోతుగా పాతుకుపోయిన కుట్ర అని తెలిపింది. అనేక అంచెలుగా కుట్ర జరిగిందని, దీనిని బయటపెట్టేందుకు సిసోడియా సహకరించడం లేదని తెలిపింది. దర్యాప్తులో తప్పించుకునేందుకు ప్రయత్నించారని తెలిపింది. కార్యనిర్వాహక శాఖ, ప్రభుత్వోద్యోగులతో సిసోడియాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేయడాన్ని కొనసాగిస్తున్నారని తెలిపింది.



# సుజనా చౌదరికి షాక్

**విశాలభారతి, హైదరాబాద్:** రాజ్యసభ మాజీ సభ్యుడు సుజనా చౌదరికి చెందిన మెడిసిటీ మెడికల్ కాలేజీ గుర్తింపును నేషనల్ మెడికల్ కమిషన్ రద్దు చేసింది. ఈ విషయం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మాజీ ఎంపీ, అందులోనూ ప్రస్తుతం బీజేపీలోనే ఉన్న నాయకుడికి ఇలాంటి చేదు అనుభవం ఎదురవడమేంటనే ప్రశ్నలు వినపడుతున్నాయి. వ్యవస్థలన్నిటినీ బీజేపీ మేనేజ్ చేస్తుంది కానీ.. సుజనా విషయంలో ఏదో తేడా కొట్టిందనే వార్తలు బయటకొచ్చాయి. హైదరాబాద్ శివార్లలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘన్ పూర్ లో సుజనా చౌదరికి చెందిన మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉంది. 2002లో ఏర్పాటు చేసిన ఈ కాలేజీలో 100 సీట్లు యూనివర్శిటీ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ అవుతాయి. 2017 ఫిబ్రవరిలో సీట్ల సంఖ్య 150కి పెరిగింది. అయితే సీట్లు పెంచుకునే విషయంలో.. మౌలిక సదుపాయాలు లేనివి ఉన్నట్టుగా చూపించారనే ఆరోపణలున్నాయి. పలు అక్రమాలకు పాల్పడినట్లు నేషనల్ మెడికల్ కమిషన్ (NMC) గుర్తించింది. ఇప్పటికే ఈ అక్రమాల విషయంలో పలు హెచ్చరికలు చేసినా కాలేజీ యాజమాన్యం పట్టించుకోలేదు. నోటీసులకు కూడా సమాధానం లేదు. అందుకే గుర్తింపు రద్దు చేస్తూ ఎన్ఎంసీ ఈరోజు ఉత్తర్వులిచ్చింది

# పబ్‌లో వన్యప్రాణులు

**విశాలభారతి, హైదరాబాద్:** హైదరాబాద్లోని ఓ పబ్ ఓనర్.. తన కస్టమర్లకు వన్యప్రాణులను పరిచయం చేశాడు. అయితే.. పోలీసులు పట్టుకుని పబ్బు క్లోజ్ చేయించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లోని ఓ పబ్ చేసిన నిర్వాకం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. ఏకంగా పబ్లో వన్యప్రాణుల ప్రదర్శన ఏర్పాటు చేశారు నిర్వాహకులు. పాములు తొండలు కుక్కలు వంటి వైల్డ్ జంతువులను పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. వైల్డ్ జంగిల్ పార్టీ థీమ్లో భాగంగా జూబ్లీహిల్స్లోని క్వోరా నైట్ క్లబ్ ఇటీవల తమ పబ్లో విదేశీ వన్యప్రాణులను చేర్చింది. ట్విట్టర్ ద్వారా ఓ యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. క్వోరా నైట్క్లబ్ ఈ వారాంతంలో తమ పబ్లో అన్యదేశ వన్యప్రాణులను ప్రదర్శనకు ఉంచారని తెలియడంతో పోలీసులు రంగంలోకి దిగారు.దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రీట్వీట్ చేస్తూ.. ఇది సిగ్గుచేటు సంఘటన అని వర్ణించారు. దీనిని తెలంగాణ డీజీపీసీపీ సీవీ ఆనంద్ తెలంగాణ పోలీస్ పీసీసీఎఫ్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులకు జూబ్లీహిల్స్ పోలీసులు సమాచారం అందజేశారు. కాగా నెల క్రితం కూడా సైబరాబాద్లోనూ ఇదే రీతిలో పబ్ లో జంతువులను ప్రదర్శనకు పెట్టారు.

# 500 రూపాయల నోట్లే అధికం



**న్యూఢిల్లీ - విశాల భారతి** మన దేశంలో కరెన్సీ నోట్ల వినియోగానికి సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించింది. భారతదేశంలో కరెన్సీ వినియోగం 4.4 శాతం పెరిగి.. 202223 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ 13,621 కోట్ల నోట్లు చలామణీలోకి వచ్చాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించిన నివేదికలో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఎక్కువగా చలామణీ అయిన నోట్ల జాబితాలో 500 రూపాయల నోట్లు ముందు వరుసలో నిలిచాయి. దేశంలో చలామణీ అవుతున్న కరెన్సీ నోట్ల సంఖ్య 13,621 కోట్లు కాగా.. అందులో 5,163 కోట్ల నోట్లు 500 రూపాయల నోట్లే కావడం విశేషం. ఆ తర్వాత దేశంలో ఎక్కువగా చెల్లుబాటులో ఉన్న కరెన్సీగా 10 రూపాయల నోట్లు నిలిచాయి. 2,621 కోట్ల పది రూపాయల నోట్లు మన దేశంలో చలామణీలో ఉన్నాయని, 1,805 కోట్ల 100 రూపాయల నోట్లు భారత్‌లో వినియోగంలో ఉన్నాయని ఆర్బీఐ వార్షిక నివేదికలో వెల్లడించడం గమనార్హం. ఇక్కడ మనం గమనించాల్సిందేంటంటే.. భారత్‌లో నోట్ల రూపంలో చలామణీ అవుతున్న మొత్తం కరెన్సీ విలువ 33.48 లక్షల కోట్ల రూపాయలు కాగా.. అందులో 77 శాతం షేర్ 500 నోట్లదే కావడం కొసమెరుపు. దీన్ని బట్టి మనకు అర్థమైందేంటంటే.. దేశంలో 500 రూపాయలే నోట్లే ఎక్కువగా చేతులు మారుతున్నాయి. మార్చి 31, 2023 సమయానికి ఆర్బీఐ అధికారిక గణాంకాల ప్రకారం.. వినియోగంలో ఉన్న మొత్తం డబ్బులో 500, 2000 నోట్ల విలువ 87.9 శాతంగా ఉంది. 200 నోట్ల రూపాయలు కూడా 4.6 శాతం పెరుగుదలతో 626 కోట్ల నోట్లు దేశంలో చలామణీలో ఉన్నాయి. ఏడేళ్ల క్రితం కేంద్రం 1000, 500 రూపాయల నోట్లను వాడకం రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచి మనుగడలో వున్న రెండు వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఇటీవల ఆర్‌బీఐ ప్రకటించింది. ఐదు నెలల పాటు ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు రోజుకు రూ.20 వేలకు తగ్గకుండా రెండు వేల నోట్లను మార్చుకోవచ్చంటూ కస్టమర్లకు ఛాన్స్ ఇచ్చింది. 2019 సాధారణ ఎన్నికల్లో రెండు వేల నోట్లు ప్రవాహంలా సాగాయి. ఎవరి చేతిలో చూసినా ఈ నోటే. గులాబీ రంగును పోలిన ఈ నోటును కొందరు ఆ తరువాత నింపాదిగా నొక్కేసినట్టు చెబుతున్నారు. ఆర్‌బీఐ నుంచి బ్యాంకర్లకు ఫ్లో తగ్గింది కాబట్టి మార్కెట్‌లో వున్న రెండు వేల నోట్లు అదృశ్యమైనట్టు సాధారణ జనం భావించారు.

# కరువు భత్యం బకాయి విడుదల చేయండి

**హైదరాబాద్ - విశాల భారతి** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న సందర్భంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభించడం మరియు అమరవీరుల స్మారక చిన్హ్నం నిర్మింపజేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యోగుల సంఘం హార్దిక అభినందనలు తెలిపింది.ఈ మేరకు సచివాలయం మీడియా సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం రవీంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి సి హరీష్ కుమార్ రెడ్డి, హనరరీ చర్మెన్ ఏ.పద్మా చారి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం దశాబ్ద ఉత్సవాలను జరుపుకుంటున్న వేల పండుగ వాతావరణం లో సమస్త తెలంగాణ ప్రజానికం సంతోషాన్ని ఆనందాన్ని కలిగి ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల్లో భాగమైన తెలంగాణ ఉద్యోగులకు రావలసిన మూడు విడుదల కరువు బత్యం విడుదల చేయవలసిందిగా ముఖ్యమంత్రి కే.చంద్రశేకర్ రావు ను కోరారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత రావాల్సిన రెండు వేతన సవరణ కమిటీని పిఆర్సి వెంటనే నియమించి ఉద్యోగులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ జి జాకబ్, పి కృష్ణారావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల సంబరాలు అదరాలి

○ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు-విశాల భారతి** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తవుతున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ పదేళ్ల ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలపై నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..10 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను పల్లె పల్లెనా ప్రతి ఒక్కరికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించాలని కోరారు. తన 40 సంవత్సరాల రాజకీయ అనుభవంలో లక్ష రూపాయల నిధుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే వారమని, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టడం తెలంగాణ ప్రగతికి సూచిక అన్నారు. 10 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. నాడు కాలుష్యానికి చిరునామాగా పిలిచే పటాన్చెరును నేడు గేటెడ్ కమ్యూనిటీలకు, అంతర్జాతీయ సంస్థలకు కేంద్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న ప్రతి సమస్యపై చర్చించి వాటి పరిష్కారానికి నిధులు వెచ్చించామని తెలిపారు. గ్రామాల మధ్య అనుసంధాన రోడ్లతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా 24 అంతర్గత బ్రిడ్జిలు నిర్మించి మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించామని పేర్కొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడైన పటాన్చెరు గత ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి మూలంగా పరిశ్రమలు వారానికి మూడు రోజులు ఉత్పత్తి నిలిపివేసుకొని పని చేయాల్సిన పరిస్థితులు ఉండేవని, నేడు సీఎం కేసీఆర్ కృషి మూలంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించడంతో లక్షలాది మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కార్మికుల కోసమే 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అతి త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, కార్పోరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించడం మూలంగా విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం మంత్రుల సిఫార్సు లేఖలు తీసుకువెళ్లడం ప్రభుత్వ విద్యా రంగ సంస్థల పనితీరుకు అద్దం పడుతుందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కేజీ నుండి పీజీ వరకు సొంత భవనాల్లో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. పదేళ్లలో సాధించిన అభివృద్ధిని వివిధ మాధ్యమాలు కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. 20 రోజులపాటు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్ ను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా ఇటీవల నియమితులైన పులిమామిడి నారాయణను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అభినందించారు. మంగళవారంఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగాణలో ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్మికుడికి వర్తించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శిస్తూ.. నేనున్నాననే భరోసానిస్తూ..

○ బాధితులకు ఆర్థిక సాయం అందించిన నీలం మధు

**పటాన్ చెరు-విశాలభారతి** ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ.. అండగా నిలుస్తూ..ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్. ఆపదొచ్చిందంటే పరుగు పరుగున వచ్చి గుండె ధైర్యం అవుతున్నారు. బాధతో నిండిన ఆ ఇంటికి నేనున్నాననే భరోసానిస్తున్నారు. అవసరమున్నవారికి ఆర్థిక సాయం అందించి సాయంగా నిలుస్తున్నారు యువనేత నీలం మధు.పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడి గలలో ప్రమాదానికి గురైన పలువురిని ఆయన పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేసి వారిని ఆదుకున్నారు. గుమ్మడిదలకు చెందిన ధనంజయ్ కుమారుడు కృషాంక్ అనే బాలుడు బంధువుల శుభకార్యంలో తోటి పిల్లలతో ఆడుకుంటూ పక్కనే ఉన్న చికెన్ కర్రీలో కాలుజారి పడ్డాడు. బాలుడి వెంట భాగం పూర్తిగా కాలిపోయి గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకోని నీలం మధు బాలుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గుమ్మడిదలలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన కృష్ణ కుమారుడు గణేష్ అనే మరో బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కృత్రిమ కాలు ఏర్పాటు చేయిస్తానని భరోసానిచ్చి, తక్షణ సహాయం కింద 15 వేలు రూపాయల ఆర్థిక సాయం అందజేసీ నీలం మధు ముదిరాజ్ మంచి మనసులు చాటుకున్నారు.



## ముహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్ ఉజైర్ కు డాక్టరేట్



**పటాన్‌చెరు-విశాలభారతి** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యంపై విశ్లేషణ, దానిపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి (రీసెర్చ్ స్కాలర్) ముహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్ ఉజైర్ ను డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, సహ పర్యవేక్షకుడు ప్రొఫెసర్ బి.బస్వరాజు మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు. అబ్దుల్ రెహ్మాన్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.

### గీతం ప్రాంగణంలోని చెట్లకు జియో-ట్యాగ్

గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని చెట్లు, మొక్కలు, పొదలు, తీగ జాతులకు మంగళవారం జియోట్యాగ్ చేశారు. వాటికి అమర్చిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా ఆయా మొక్కల వృక్షశాస్త్ర, సాధారణ పేర్లతో కూడిన వివరాలతో పాటు వాటి వర్గీకరణ, పుష్ప లేదా ఫలాల వివరాన్నీ లభిస్తాయి. గత మూడు నెలలుగా శ్రమించి, గీతం మూడు ప్రాంగణాలలోని చెట్ల జాతులకు క్యూఆర్ కోడ్లను ట్యాగ్ చేస్తున్నట్టు గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, విశాఖపట్నం సీనియర్ ప్రొఫెసర్ కె.మోహన్ తెలియజేశారు. ఈ జియోట్యాగింగ్ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్, ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కొల్లూరు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న కొల్లూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని మంగళవారం సాయంత్రం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. నూతన భవనం ఏర్పాటయ్యే వరకు.. తాత్కాలిక పోలీస్ స్టేషన్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన పోలీస్ ఏర్పాటుతో తెల్లాపూర్, ఉస్మాన్ నగర్, కొల్లూరు ప్రజలకు పోలీస్ శాఖ సత్వర సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్, స్థానిక కౌన్సిలర్ చిట్టి ఉమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల - విశాలభారతి :** ఈ విద్యా సంవత్సరం 20232024 నకు జూన్ 3 వ తేదీ నుండి చిట్యాల పట్టణ ప్రాంతము లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాగణం లో ఉన్న భవిత కేంద్రంలో చేరుటకు దరఖాస్తులు చేసుకోవాలని భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత లు ఒక ప్రకటనలో తెలియజేశారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో శారీరక, మానసిక అభివృద్ధి కార్యక్రమాలు అనునిత్యం ఇస్తూ దివ్యాంగ విద్యార్థులలో మార్పులు తెస్తూ వారు సమాజంలో స్వతహాగా జీవనం గడిపేలా స్పీచ్ థెరపీ, ఫీజియో థెరపీ, ఆక్యుపంక్చర్ థెరపీ ఇవ్వడం జరుగుతుంది.1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాలకై ఐఈఆర్ పి ఆవుల గీతను 9701375606 సంప్రదించాలని తెలియ జేశారు.

### అనుమానాస్పద స్థితిలో చెట్టుకి ఉరివేసుకుని మృతి

**చర్ల - విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గల మడకం మంగయ్య అంజనాపురంజంగాలపల్లి ప్రాంతంలోని గుట్టమీద చెట్టుకి ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మంగయ్య దండుపేట ఇటుక బట్టీ చెందిన పెద్దుర్తి చంద్రమోహన్ పనిచేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న చంద్రమోహన్ సంఘటన స్థలంకు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## వడ్ల వ్యాపారిని నిర్బంధించిన రైతులు


**బాల్కొండ - విశాలభారతి:** నిజామాబాద్ జిల్లాలో రైతుల ధాన్యం డబ్బులు ఎగ్గొట్టిన ధాన్యం వ్యాపారిని నిర్బంధించిన రైతులు.ఈ సంఘటన భీమ్‌గల్ మండలం జగిర్యాల్ గ్రామంలో జరిగింది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ కి చెందిన వ్యాపారి గంప శ్రీనివాస్ గత ఏడాది భీమ్‌గల్ మండలంలోని బీబీ తండా,కుపకల్,జగిర్యాల్ గ్రామాలకు చెందిన దాదాపు 120 మంది రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేసాడు.దానికి సంబంధించిన ఒక కోటి ముప్పై లక్షలు ధాన్యం డబ్బులు ఇప్పటికి వరకు వ్యాపారి రైతులకు చెల్లించలేదు. ఇదే విషయంపై వ్యాపారిని ఎప్పుడూ అడిగిన వాయిదాలు వేస్తూ వస్తున్నాడు.డబ్బుల విషయంపై అధికారులకు విన్నవించుకున్న లాభం లేకపోవడంతో మూడు గ్రామాలకు చెందిన రైతులు నిన్న రాత్రి జగిర్యాల్ గ్రామంలో వ్యాపారిని తెచ్చి నిర్బంధించారు.రైతులు తమకు డబ్బులు చెల్లించే వరకు వదిలే ప్రసక్తేలేదని బిష్మించి కూర్చున్నారు.గతంలో వ్యాపారి రైతులకు డబ్బులు ఇవ్వకుండా చెక్కులను ఇచ్చారు.అవి బౌన్స్ అయ్యాయి.దానితో రైతులు వ్యాపారి ఇంటి ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ యేడాది ప్రథమార్థంలో రైతులు తాలుకు డబ్బులు చెల్లించేందుకు మానిక్ భండార్ వద్ద ఉన్న స్థలాన్ని రైతుల పేరిట రిజిస్ట్రేషన్ కు ఒప్పుకున్నారు.కానీ సంబంధిత స్థలానికి వెళ్లేందుకు దారి లేకపోవడంతో రైతులు తమకు డబ్బులు కావాలని కోరుతున్నారు.



## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

**కోదాడ - విశాలభారతి:** విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులుకు నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఆత్మవిశ్వాసం, ప్రేరణ కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సమాజంపై అవగాహన కలిగి ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి పురస్కారాలు అందజేయడం పట్ల ట్రస్ట్ అధ్యక్షులు చారుగండ్ల రాజశేఖర్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం 125 మంది విద్యార్థులకు మేమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్, పైడిమర్రి రామారావు, బడుగుల సైదులు, బండారు శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





### ఆదర్శప్రాయుడు సింగారెడ్డి చిన వెంకటరెడ్డి

**కోదాడ - విశాలభారతి :** సింగారెడ్డి చిన వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు సింగారెడ్డి చిన వెంకటరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన వెంకటరెడ్డి మృతివారి కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి, పబ్లిక్ క్లబ్ కు తీరని లోటు అన్నారు. మంచితనానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండి అందరి హృదయాల్లో చెరగని ముద్రవేశారని ఈ సందర్భంగా వారిని స్మరించారు. అనంతరం వారి చిత్రపటానికి క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వక్కవంతుల నాగార్జున, సెక్రటరీ వల్లూరి రామిరెడ్డి, శాశ్వత సభ్యులు చిన్నపరెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, కోక్కిరేణి హరిబాబు, ఎయిర్ ఫోర్స్ వెంకటరెడ్డి, జానకి రెడ్డి, వెంకటేశ్వరరావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ అవినీతి వీసీ రాజీనామా చేసి వెళ్లిపోవాలి

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** తెలంగాణ యూనివర్సిటీ అవినీతి వీసీ రాజీనామా చేసి వెళ్లిపోవాలని పిడిఎస్యు,ఎన్ఎస్యుఐ, బివిఎం నాయకులు జన్నారపు రాజేశ్వర్, వేణు రాజ్, విట్టల్ లు డిమాండ్ చేశారు. అవినీతి వీసీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడన్నీ నిరసిస్తూ వీసీ ఛాంబర్ ను మంగళవారం ముట్టడించడం నిరసన తెలుపడం పలు ఉద్రిక్తత లకు దారి తీసింది.ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ యూనివర్సిటీ లో విద్యార్థులు ఫీజుల రూపంలో కట్టిన డబ్బులను వీసీ విచ్చల విడిగా ఖర్చు చేశారని, యూనివర్సిటీ ఖజానా ఖాళీ చేసారని , లక్షలాది రూపాయలు తీసుకొని అక్రమ నియామకాలు చేసారని , ఉద్యోగుల వేతనాలు చెల్లించడానికి కూడా కమిషన్స్ తీసుకున్నడాని , అవినీతి ఆరోపణలు పక్క దోవ పట్టించడానికే వీసీ పలు నిర్ణయాలు తీసుకుంటున్నడాని , రిజిస్ట్రార్ ఎవరో తెలియక విద్యార్థులు , పని చేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ కి ఎవరు రిజిస్ట్రార్ అనేది తేల్చాలని ,వీసీ అవినీతి పై విచారణ చేసి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సంతోష్,స్నేహిత, లక్ష్మి నారాయణ,మోహన్ ఎన్ఎస్ యుఐ నాయకులు నిఖిల్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, సందీప్ రెడ్డి, శివ, రమణ, ఇంజిమ్ము, లక్కీ, ఉదయ్, లక్ష్మీకాంత్, బివిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



### బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ దిష్టిబొమ్మ దహనం

**బోధన్ - విశాలభారతి :** నిజామాబాద్ జిల్లా, బోధన్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ కేంద్రంలో ఎమ్మెల్యే షకిల్ అమీర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకుంటానని మొలకెత్తిన ధాన్యాన్ని స్వయంగా తానే కొంటానని హామీ ఇచ్చి నెల రోజులైనా కొనక పోవడం రైతులను మోసం చేయడమెనని, ఎమ్మెల్యే కు అబద్ధాలు చెప్పడం అలవాటుగా మారిందని, తొమ్మిది సంవత్సరాలు అయినా డబల్ బెడ్రూం ఇళ్ళు ఏ ఒక్కరికి ఇవ్వలేదని, మైనార్టీల 12% రిజర్వేషన్ ఏమైందని, దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి ఏమైందని, తెలంగాణ ముఖ్యమంత్రి దొంగ హామీలు ఇచ్చినట్టే ఇక్కడ ఎమ్మెల్యే కూడా దొంగ హామీలు ఇవ్వడం వల్లే ఈరోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్య క్రమంలో టౌన్ యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, టౌన్ జనరల్ సెక్రెటరీ హరికాంత్ చారి, డిస్టిక్ మైనార్టీ వైస్ చైర్మన్ బడు, మైనార్టీ అధ్యక్షులు కలీం, పోశెట్టి, చిరంజీవి, ఇనాయత్, జహీర్, ప్రసాద్, ఆర్ నవీన్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ఎంఈఎఫ్ నిరంతర పోరాటం

**కోదాడ - విశాలభారతి :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి ముందే ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లెనిన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని అదేవిధంగా గ్రామాల్లో మాదిగ విద్యార్థుల విద్య పట్ల చైతన్యం కలిగించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కొరకు మందకృష్ణ మాదిగ ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా సంఘ సభ్యులు పనిచేయాలన్నారు. రేపు మునగాల మండలంలో మహానయులైన అంబేద్కర్, జగ్జీవన్ రామ్, మహాత్మ పూలే, బుద్ధుడు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కోదాడ పట్టణంలో ఎంఈఎఫ్ సభ్యత్వ నమోదు, సంఘ కార్యాలయ ఏర్పాటువంటి అంశాలపై తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు, నియోజకవర్గ నాయకులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్, అన్నపంగు లచ్చయ్య, వీరభద్రం, గంధం రంగారావు, గంధం బుచ్చారావు, ఇరుగు కిరణ్, బిక్షపతి, వెంకటేశ్వర్లు, తమలపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ లో రైతన్నలు ఏ రకమైన విత్తనాలు వేయాలి

- అవగాహన లేక అన్నదాతలలో తీవ్ర ఆందోళన.
- వ్యవసాయ అధికారుల అవగాహన లేక అన్నదాతలు అయోమయం.



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** ఖరీఫ్ సీజన్ పనులను ప్రారంభం చేద్దామంటే ఆదిలోనే హంస పాదం అనే రీతిలో వ్యవసాయ శాఖ వ్యవహరించడం అన్నదాతల పాలిట శాపంగా మారింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో అన్నదాతలు వరి ధాన్యాన్ని ఎక్కువ పండిస్తారు. ఇలా ఉండగా వచ్చే డిసెంబర్లో ఎన్నికలు ఉండడంతో రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వస్తుంది. అసలు ఏ ధాన్యాన్ని కొంటారు, అనే సంశయం లో అన్నదాతలు పడ్డారు. వానాకాలం యధావిధిగా దొడ్డు రకమైనటువంటి వన్ జీరో వన్ జీరో (1010) ప్రాముఖ్యతను ఇచ్చేవారు. కానీ వచ్చి ఎన్నికల్లో ప్రభుత్వం మారితే ఏ రకమైన దానిని కొంటారో అని అన్నదాతలు సన్న రకం దాన్యంపై మొగ్గు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5,000 ఎకరాలకు ఒకటి వ్యవసాయ క్లస్టర్ ను ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయపరంగా అనుమానాలను నివృత్తి చేయడానికి రైతు వేదికను ఏర్పాటు చేసింది. కానీ ఆ రైతు వేదికలు నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. లక్షలు వెచ్చించి కట్టిన రైతు వేదికల్లో నెల రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించడం విడ్డు రంగ మారిందని రైతులు సైతం పేర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్ పై రైతులు ఏ రకమైన విత్తనాలు, వంగడాలను వెయ్యాలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో పాటు, వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అవగాహన కల్పించాలి. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో వరి పంట ఏ రకం విత్తనాలు వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు సూచనప్రాయంగా తెలియజేయాలి. దీనికి విడ్డూరంగా రైతులకు అవగాహన లేక తమకు నచ్చిన వరి ధాన్య సీడ్లను తీసుకువచ్చి నారుమడులను తయారుచేస్తున్నారు. వచ్చే ఎన్నికల పుణ్యమా అని అన్నదాతల నడ్డి విరుస్తారా? లేదా అన్నదాతలను నట్టేట ముంచుతారా? అనే విషయాన్ని ప్రజా ప్రతినిధులు సైతం, వ్యవసాయ అధికారులు సైతం పట్టించుకోకపోవడం నిజామా బాద్ జిల్లాలో హాట్ టాపిక్ మారింది. ఇదోరకంగా రైతన్నకు ఇబ్బంది అయితే ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల్లో ఇప్పటికీ రబీలో పండించిన దాన్యం ఇప్పటికీ కాంటాలు కాకపోవడంతో రైతులకు మరో ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి పంటలో ఏ రకమైన ధాన్యాన్ని వేయాలో క్లస్టర్ వారిగా సమావేశం ఏర్పాటు చేసి అన్నదాతలకు అవగాహన కల్పించాలి. లేదంటే రైతులు ఇష్టం వచ్చిన రీతిలో ఒక్కరు ఒకరకంగా వరి ధాన్యాన్ని పండించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బందిని వరి ధాన్యాన్ని కొనుగోలు సమయంలో ఇబ్బందులకు గురిచేస్తారు. అందుకే వ్యవసాయ అధికారులు అప్రమత్తమై రైతులకు అవగాహన కల్పించాలి.

### రైతులకు అవగాహన కల్పిస్తాం.



రానున్న మూడు నాలుగు రోజుల్లో రైతులకు వరి పంటలో ఏ వంగడం వేసుకోవాలనే విషయంపై స్పష్టమైన సూచనలు చేస్తాం. రైతులెవరు అపోహలను, పుకాలను నమ్మి, డిమాండ్ ఉన్న పంటలకు ప్రాముఖ్యతనిస్తున్నారు. మాకు ప్రభుత్వం ఇప్పటికైతే రైతులు ఈ ధాన్యానే పండించాలని ఎలాంటి సూచనలు రాలేదు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు. రైతులతో మాట్లాడి ప్రస్తుత ఖరీఫ్ లో ఏ పంట వేయాలో స్పష్టత ఇచ్చేంతవరకు రైతులు తొందరపడవద్దు.

--మండల వ్యవసాయ అధికారి రాంబాబు.

# జూన్ 4 న బహుజన చైతన్య సభ




**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** 12 వందల మంది అమరులు త్యాగంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు, ఆశయాలు అడియాశలు అయ్యాయని నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో

జూన్ 4 న బహుజన చైతన్య సభ పెద్ద ఎత్తున నిర్వహించను న్నామని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి గైని గంగాధర్ అన్నారు. మంగళవారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పూసలగల్లీ లో జిల్లా ఉపాధ్యక్షులు సిలుమల గణేష్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి గైని గంగాధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..జూన్ 4 వ తారీఖున నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి కేంద్రంలోని ఎస్ఎల్ జి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 3 గంటలకు బహుజన చైతన్య సభ భారీ ఎత్తున నిర్వహించ నున్నామని బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ సభకి ముఖ్యఅతిథిగా రానున్నారని, యువకులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.60 ఏళ్ల సుదీర్ఘ ప్రజా ఉద్యమ ఫలితంగా 1200 మంది అమరులు త్యాగంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు ఆశయాలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో నేటి బి ఆర్ ఎస్ నాయకులైన కేసీఆర్ ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని విస్మరించారని అన్నారు. ప్రత్యేకంగా నీళ్లు, నిధులు, నియామకాలు, అన్న హామీలను తుంగలో తొక్కి తెలంగాణ ప్రజలను, నిరుద్యోగులకు అన్యాయం చేశారన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ..మలిదశ ఉద్యమకారుడు, కళాకారుడు 2019 నిజామాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి నిరంతర ప్రజా సమస్యలపై కొట్లాడుతూ రూరల్ లో ప్రజలను సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నిరంతర రం సమస్యల వై కొట్లాడుతూ ప్రజలపక్షంగా పోరాడుతున్న యువ నాయకులు కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలోని డిచ్పల్లిలో బహుజన చైతన్య సభకు బహుజన సైనికులు తరలి రావాలని రూరల్ లో జరుగుతున్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో రూరల్ ఇంచార్జి కళ శ్రీనివాస్, బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రోళ్ల గంగాధర్, రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు పోతే ప్రవీణ్ బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ జన్మదిన వేడుకలు కార్యకర్తల కోలాహల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం డిచ్పల్లి మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాధేశ్వరుని ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు బాజిరెడ్డి జగన్ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. బాజిరెడ్డి జగన్ సతీ సమేతంగా హాజరై శ్రీ కాశీ విశ్వనాధేశ్వరుని ఆలయంలో గల స్పాటిక లింగేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం చేశారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొనీ కేక్ కట్ చేశారు. కార్యకర్తలు శాలువా పూల మాలలతో, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఉమ్మడి జిల్లాల డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నరసయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దండుగుల సాయిలు, మాజీ మండల అధ్యక్షుడు శక్కరి కొండా కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ గజవాడ జైపాల్, రజక సంఘం నల్లవెల్లి సాయిలు, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఎంపీటీసీ కిరణ్, కో ఆప్షన్ మెంబర్ నహీం, దేవ నగర్ సర్పంచ్ యూసుఫ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# దశాబ్ది ఉత్సవాలపై అవగాహన సమావేశం

**బాల్కొండ - విశాలభారతి :** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని భీమ్‌గల్ ఎంపిపి ఆర్మూర్ మహేష్ అన్నారు.దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం అవగాహన సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో కాలంలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించాలని అన్నారు. ఉత్సవాల నిర్వహణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలిపారు.రైతు వేదికల్లో వేడుకలు నిర్వహించాలన్నారు.అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ,పల్లె పల్లెన తెలంగాణ ప్రగతిని ఆవిష్కరింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్,ఎమ్మార్వో శ్రీధర్,ఎంపీఓ గంగ మోహన్,ఏపీఓ నర్సయ్య,ఆర్ అండ్ బీ ఏఈ రాజేశ్వర్,సర్పంచ్లు ఎంపీటీసీలు ,పంచాయతీ సెక్రెటరీలు,జెడ్పిటిసి చౌట్ పల్లి రవి,కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గున్వీర్ రెడ్డి,ముచ్కూర్ సొసైటీ చైర్మన్ వెంకటేష్, మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య,జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు కన్నె సురేందర్,కోఆర్డినేటర్ ముత్యన్న,రైతుబంధు కమిటీ అధ్యక్షుడు శర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మదినగూడ లో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయండి

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడ విలేజ్ లో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ జనసేనజనసేన పార్టీ శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చందానగర్ సర్కిల్ 21 అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సురేష్‌ను కలిసి కోరారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు, పౌష్టికాహారం అందక విటమిన్ లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సమస్యలకు గురికావడం భావి తరాలపై ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం లేకపోవటంతో స్థానికంగా ఉన్న గర్భిణీ స్త్రీలు నాలుగైదు కిలోమీటర్లు నడిచి ఇతర కేంద్రాలను చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఈ మేరకు స్పందించి సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రావణ్ కుమార్, ఉపేంద్ర,సందీప్,నరేష్, కామరాజు,నాగరాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలోనే దేశం అభివృద్ధి

**చిట్యాల - విశాలభారతి :** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో గత తొమ్మిది సంవత్సరాలలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి యెండల లక్ష్మీనారాయణ అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం రోజు రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ విద్యా రవాణా తదితర అన్ని రంగాలలో దేశం ఎంతో అభివృద్ధిని సాధించింది అన్నారు అంతర్జాతీయంగా భారతదేశ స్థానాన్ని సంపాదించిందని కొనియాడారు దేశంలో పారదర్శక పాలన కొనసాగుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని కెసిఆర్ కుటుంబం వీధులు అన్ని హోదాలను వారి ఆధీనంలో ఉంచుకొని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు వ్యవసాయం విద్యా వైద్యం పౌరసరఫరాల వంటి అనేక రంగాలకి కేంద్రం నిధులు అందిస్తుందని కానీ కేంద్రం నిధులు ఇవ్వడం లేదని విమర్శలు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దళిత బంధు గొర్రెల పంపిణీ పథకాలలో సొంత పార్టీ నాయకులే అవినీతికి పాల్పడ్డారని ముఖ్యమంత్రి తెలపడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం చేసుకోవచ్చని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్,భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, నాయకులు కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ రాజన్న సంక్షేమ పాలన తీసుకువస్తుంది



**బాల్కొండ - విశాలభారతి :** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బాల్కొండ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన గటుపల్లి అశోక్ ను నియమించారు.నియామకపత్రని బాల్కొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ పిప్పెర లావణ్య అశోక్ కి మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పిప్పెర లావణ్య మాట్లాడుతూ రాజన్న కుటుంబానికి మాట తప్పే అలవాటు లేదని,ఇచ్చిన మాట ప్రకారం ఎంత కష్టమైన ఆ మాట నిలబెట్టుకుంటారనే విశ్వసనీయత ప్రజల్లో వుందన్నారు.ప్రతి మహిళకు సొంత ఇల్లు,ప్రతి విద్యార్థికి ఉచిత విద్య,ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం, ఉపాధి,స్వయం సమృద్ధి షర్మిల కల్పిస్తారన్నారు.మహిళలకు కార్పొరేషన్ల ద్వారా లోన్లు,ఇంట్లో ఎంతమంది పెన్షన్ కు అర్హులో ఉన్న వారందరికీ పెన్షన్ ఇవ్వనున్నారని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు సొంత ఇండ్లు,రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేయనున్నారు.దయచేసి ప్రజలంతా షర్మిలకి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు.షర్మిలమ్మ రాజన్న సంక్షేమ పాలన తీసుకు వస్తుందన్నారు. వచ్చేది రాజన్న రాజ్యమే అని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు

**శేరిలింగంపల్లి- విశాలభారతి :** రహేజా గ్రూప్ సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరైన రూ.45 లక్షల నిధుల చెక్కును మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సృజన లకు అందచేశారు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ రంజిత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.సిఎస్ఆర్ ఫండ్స్ కింద మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని గాంధీ పేర్కొన్నారు.



## సీఎం కుర్చీ కోసం కాంగ్రెస్, బీజేపీల

# కొట్లాట ప్రజల బాగు కోసం కేసీఆర్ తండ్లాట



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** సీఎం కుర్చీ కోసం బిజెపి కాంగ్రెస్ నాయకుల కొట్లాట జరుగుతుందని టిఎస్ఆర్టిసి చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అభివర్ణించారు. మంగళవారం నిజాంబాద్ జిల్లా జక్రన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో గల గడ్డం నారాయణ కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్లో మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని భారత రాష్ట్ర సమితి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాలు ఇప్పటివరకు 90% కంప్లీట్ చేసుకోవడం జరిగింది డిచ్పల్లి మండలం కొన్ని గ్రామాలతో కలిపితే కంప్లీట్ గా ఆత్మీయ సమావేశాలు అవుతాయి, అని ఆయన పేర్కొన్నారు, పొద్దున లేస్తే సీఎం సీటు కోసం పోరాడే ప్రతిపక్షాల పాలన ఎలా ఉందో గతంలో ప్రజలు చూసి ఉన్నారన్నాని గుర్తు చేశారు. అప్పటి పాలనకు ఇప్పటి పాలనకు ప్రజలు తేడాను స్పష్టంగా తెలుసుకున్నారని, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా పథకాలు పేద, బడుగు, బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1101 రెసిడెన్షియల్ పాఠశాలల్లో లక్షలాది మంది పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య దొరుకుతు న్నదన్నారు.ఈ విద్యార్థుల పాలిట కేసీఆర్ తల్లీదండ్రీ, తాతా అన్నీ తానై కావాల్సిన వసతులు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి సంక్షేమం అమలు కావడం లేదన్నారు. ఇవాళ ఏం వారమన్నా..? రేపేం వారమన్నా..? అంటూ బండి సంజయ్ మాట్లాడతారని, సీఎం కేసీఆర్ మాత్రం ఇవాళ ప్రజలకు ఏం చేద్దాం...? రేపేం పథకం తెద్దాం అని ఆలోచిస్తారని అన్నారు. హిందువుల పేరు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్న బీజేపీ వల్ల హిందువులకే ప్రమాదం పొంచి ఉందని, ఇది ప్రజలు గమనించా లని ఆయన కోరారు. ఇక్కడ లోకల్‌గా బీజేపీ నేతలు హిందుత్వం గురించి చెబుతారని, కానీ గుళ్లకు ఒక్క పైసా చందా కూడా ఇవ్వరని బాజిరెడ్డి గోవర్దన్ ఎద్దేవా చేశారు. నిజామామాద్ రూరల్ నియోజకవర్గంలో 70 దేవాలయాలు కట్టించి ఇచ్చానని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ చొరవ వల్ల రూరల్ నియోజకవర్గానికి 750కేవీ సబ్ స్టేషన్ వచ్చింద న్నారు. కరెంటు విషయంలో రూరల్ నియోజ కవర్గం అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రధాని మోడీ నన్ను చూడు.. నా అందం చూడు అన్నట్టుగా రోజుకో వేషం కడుతూ విదేశాల్లో చక్కర్లు కొడతారని, సీఎం కేసీఆర్ ప్రజల బాగు కోసం ఇక్కడ రాత్రి, పగలు శ్రమిస్తారని అన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా జూన్ 2 నుంచి ఘనంగా 21 రోజుల పాటు వేడుకలు జరుపుకోబోతు న్నామన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి అధికార యంత్రాంగంతో కలిసి పార్టీ క్యాడర్ అంతా ప్రచారం చేయాలని, ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. స్థానికంగా ఉన్న సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ ప్రజలకు అవగాహన కలిగిస్తూ, ఎప్పటికప్పుడు చురుకుగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు వివరించారు, మెడ మొహం పెడమొహంగా ఉండద్దని, యాక్టివ్ గా ఉండాలని ప్రతి ఒక్క కార్యకర్త పిడకలాగా ఉండదని మండే నిప్పులా ఉండాలని టచ్ చేస్తే భయపడే విధంగా ఉండాలని కార్యకర్తలకు ఉపదేశాన్ని ఇచ్చారు. మనం ఎవరికీ భయపడనవసరం లేదు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు చేరవేస్తున్నాం ఏమి చేయనివాడు ప్రొద్దున లేస్తే దుష్ప్రచారాలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన కనుక కార్యకర్తలు ఎప్పటికప్పుడు యాక్టివ్ ఉండాలని ఉపదేశించారు.అనంతరం బాజిరెడ్డి జగన్మోహన్ గ జన్మదిన వేడుకలు స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ వీజీ గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి గౌరవ శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్, డిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ తనూజ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు నట్టభోజన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు డీకొండ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అన్ని విభాల యువజన సంఘాల నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ యాదాద్రి వైభవ ప్రతిష్ఠను చూసి అచ్చెరువొందారని, కేసీఆర్ తను చేసిన పనుల గురించి ప్రచారం చాలా తక్కువ చేసుకుంటారని అన్నారని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏం చేస్తామో చెప్పరని, చేసే వారికి అడ్డుపడి ప్రజలకు మేలు జరగకుండా చేయాలని చూస్తారని అన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తే బాజిరెడ్డికి ఎక్కడ మంచి పేరువస్తుందోనని , ఎక్కడ తమకు పుట్టగతులుండవోనని వీరికి భయం వెంటాడుతున్నదని విమర్శించారు. ఇక్కడ సీఎం కేసీఆర్ మదిలో ఓ పథకం రూపుదిద్దుకుందంటే.. దాన్ని అమలు చేయడం ఆయన చేతుల్లోనే ఉంటుందని, సాధ్యాసాధ్యాలు ఆలోచించి కేసీఆర్ పథకాలు రూపొందించి వెంటనే వాటిని అమలు పరుస్తారని, కానీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చే అలవిమాలిన హామీలు నెరవేరాలంటే ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి వారి మెప్పుపొంది.. ఓకే అంటేనే అమలయ్యే పరిస్థితి ఉంటుంద న్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనులకు స్వయం పాలన అందించామన్నారు. జక్రన్ పల్లి మండలం నిజామా బాద్ రూరల్ నియోజకవర్గంలో కంటే, ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది మండలానికి, మిషన్ భగీరథ నిర్మించుకోవడం జరిగింది, పడకల్ బ్రిడ్జ్, జక్రాన్ పలి మండలాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం, మండలలో అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలు బీటి రోడ్లు డబుల్ లైన్ రోడ్డు, కోట్ల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్

- హెచ్చరిక బోర్డులు లేకుండా పనులు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు
- నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బంది





**కోదాడ - విశాల భారతి:** ప్రమాదాల నివారణ కోసం రహదారులను విస్తరిస్తారు కానీ ఈ రోడ్డు విస్తరణతో మాత్రం ప్రమాదాలు చోటుచేసుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. సంబంధిత కాంట్రాక్టరు నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలా పనులు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. మునగాల నుండి కీతవారిగూడెం వరకు రహదారి నిర్మాణ పనులను ఇటీవల చేపట్టారు. ఇప్పటికే సర్వే పూర్తయ్యి భూసేకరణ సైతం జరిగింది. ఇక రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ముందుగా వివాదాలు లేని ప్రదేశాల్లో రహదారి పనులు ప్రారంభించారు. అదేవిధంగా కల్వర్టులు, వంతెనలపై ఫోకస్ పెట్టారు. కాగా పనుల నిర్వహణ ఇష్టారాజ్యంగా సాగుతుంది.

**రోడ్డు విస్తరణ దారుల్లో హెచ్చరిక బోర్డులేవి?**

రహదారి విస్తరణ పనులు జరుగుతున్న సమయంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ప్రాథమిక అవసరం. ఈ బోర్డులు చూసి సంబంధిత వాహనదారులు అప్రమత్తమవుతారు. కానీ చాలా చోట్ల ఇవేవి లేకుండానే పనులు చేపడుతున్నారు. గుంతలు తవ్విన చోట సూచికలు కానరావడం లేదు. కల్వర్టుల వద్ద భారీ పైపులైన్లను అమర్చే క్రమంలో రోడ్డుపైనే మొరం కుప్పలు నిల్వ చేశారు. కనీసం రేడియం స్టిక్కర్లు వేయడంలోనూ నిర్లక్ష్యం వహించారు. ఇక రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలను తొలగించే సమయంలో కూడా ఎలాంటి సంకేతాలు ఇవ్వడం లేదు. ఓ వైపున వాహనాల రాకపోకలు సాగుతుండగానే మరోవైపున చెట్లు నరకడం, మరమ్మత్తులు చేయడం కనిపించింది. తృటిలో ప్రమాదాలు తప్పుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నరికిన చెట్ల కొమ్మలను సైతం రహదారుల పక్కనే కుప్పలుగా వేస్తూ ప్రమాదాలకు ఆజ్యం పోస్తున్నారు.కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం.. అధికారుల నిర్లక్ష్యం

టెండరులో రహదారి పనులను దక్కించుకున్న కాంట్రాక్టరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రహదారి పనులను నాణ్యతతో నిర్వహించడంతో పాటు ప్రమాదాలు తలెత్తకుండా వ్యవహరించాల్సిన బాధ్యత కాంట్రాక్టరుపైన ఉంది. ఇనుప బోర్డులపై రేడియం స్టిక్లర్లతో స్పష్టంగా హెచ్చరికలు లేనందున వాహనదారులు ప్రమాదాల బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యంతో ఉన్నట్లున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టు సిబ్బంది గమనించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటిస్తాం**

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూస్తాం రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రారంభించామని సంబంధిత కాంట్రాక్టు సూచనలు చేశాము. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటాం. ప్రవీణ్ కుమార్ ఆర్ అండ్ బీ డీఈఈ



## బిజెపి, టిఆర్ఎస్ లది లోపాయి కారి ఒప్పందం

**నిజామాబాద్ బ్యూరో, విశాల భారతి :** బిజెపి ,టిఆర్ఎస్ పార్టీలో ఒకరికి ఒకరు లోపాయి కారి ఒప్పందాలతో పనిచేస్తున్నారని రెండు పార్టీలు ఒకటినని బయటకు గొడవలు పడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ బోధన్,నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి శశికళ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశవేణు ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం జూన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బోధన్ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ శశికళ యాదవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశికళ యాదవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ కార్యకర్తలు నాయకులు మరింత ఉత్సాహం పనిచేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు అయ్యాక క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా మండల డివిజన్ కమిటీలు వేసే ప్రక్రియలను మొదలుపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం పనిచేసేవారని కమిటీల్లోనికి తీసుకోవాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కష్టపడి చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్మూర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్, ఓబీసీ అధ్యక్షులు రాజ నరేంద్ర గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు అరెస్ట్

**ఆర్మూర్ - విశాలభారతి :** ఆర్మూర్ డివిజన్ టాస్ పోర్స్ సి ఐ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నందిపేట్ మండలంలోని తొండకుర్ గ్రామ శివారులో రాత్రి సమయంలో పేకాట ఆడుతున్న నలుగురి వ్యక్తులను పట్టుకున్నారు వారి వద్ద నుండి 56,200రూపాయలను మరియు సెల్ ఫోన్స్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే మిషన్ భగీరథప్రభుత్వ విప్ గాంధీ



**శేరిలింగంపల్లి-విశాలభారతి** తెలంగాణలోని ప్రజల దాహార్తి తీర్చేందుకే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీళ్లను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ అరికెపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కల్కి సరోవర్ కాలనీలో మంచినీటి పైప్ లైన్ పనులు పూర్తయిన సందర్భంగా కాలనీ వాసులక మంచినీటి నల్లా కుళాయి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఎమ్మెల్యే గాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మంచి నీటిపైప్ లైన్ వేసి మంచినీటి కుళాయిని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరిందన్నారు.ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప అనుభూతిగా భావిస్తున్నామన్నారు. అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ కలల ప్రాజెక్ట్ ఐన మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి మంచి నీటినల్లా కనెక్షన్,ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగు నీరు అందించే లక్ష్యమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని,20,వేల లీటర్ల ఉచిత మంచి నీటి పథకం ద్వారా మంచినీరు అందిస్తున్నామని తెలిపారు . శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా దిశగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పాత పైప్ లైన్ లో కలుషిత నీరు కలవటం వలన కాలనీ వాసుల కోరిక మేరకు వాటి స్థానంలో కొత్త పైప్ లైన్ వేయటం జరిగిందని ఎన్నో ఏండ్ల కలుషిత నీటి సమస్య నుండి విముక్తి లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్,నరేందర్ బల్లా, రామచంద్రం,పీఎస్ రావు,నర్సింహ,శ్రీధర్, అన్సారీ,రమాదేవి,అంజలి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు పూర్తిగా వినలేని అధికారులు



**అనంతగిరి - విశాల భారతి** సూర్యాపేట జిల్లా కలెక్టర్ మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి ,ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శిల సంబంధిత అధికారులకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జూన్ రెండవ తారీఖున నుండి నిర్వహించబోయే ప్రభుత్వ కార్యక్రమాల గురించి ఆయన అవగాహన కల్పించారు. ఆ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,పలు అంశాలపై చర్చించారు. ఇది ఇలా ఉండగా సమావేశం జరుగుతున్న సమయంలో కొంతమంది అధికారులు సమావేశం యొక్క పూర్తి సారాంశం తెలియకుండానే మధ్యలోనే సమావేశం నుండి వెళ్లిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అధికారులు గంటలు తరబడి అవగాహన నిమిత్తమై ఏర్పాటు చేయడం చేయబడిన సమావేశాన్ని నిర్లక్ష్యం చేసి కొందరు మధ్యలోనే వెళ్లిపోవడంపై వారి యొక్క నిర్లక్ష్య ధోరణికి నిలువుటద్దంగా నిలిచింది. సంబంధిత జిల్లా అధికారులు సమయ నిర్దేశిత లేకుండా స్థానిక అధికారులను, అంగన్వాడీ టీచర్లను, ఏఎన్ఎం వర్కర్లను, సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అవగాహన పరిచేందుకు ఏర్పాటు చేసిన సమావేశాన్ని నిర్లక్ష్యం చేయడం స్థానిక అధికారుల వైఫల్యం అని కొందరు భావిస్తున్నారు. సమావేశం యొక్క సారాంశాన్ని అవగాహన చేసుకోకుండా అధికారుల మాటలను పెడచెవిని పెట్టి మధ్యలోనే వెళ్లిపోవడం అమానుషమని ప్రజల పట్ల బాధ్యతాయుతంగా నడుచుకోలేని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ అమలుపరిచే నిబంధనలను పెడచెవిన పెట్టి అర్ధాంతరంగా వెళ్లిపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని బాహాటంగా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు నిర్వహించబోయే సమావేశాలకు పూర్తిస్థాయిలో స్థానిక అధికారులు పాల్గొని సమావేశ యొక్క పూర్తి సారాంశాన్ని తెలుసుకొని సమాజం పట్ల బాధ్యత బాధ్యతాయుతంగా నడుచుకొని నిబంధనలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల కోరుతున్నారు. సమావేశంలో కొన్ని గ్రామాల అధికారుల రికార్డు నమూనా ప్రవేశపెట్టమని కోరినప్పుడు కూడా సమయానికి సంబంధిత అధికారులు లేకపోవడం జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించకపోవడం ఏమిటని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కలెక్టర్ ఆదేశాలను స్థానిక నాయకులు ప్రజలపై అమరపరిచి వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా చర్యలు తీసుకోవలసిన అధికారులు అర్ధాంతరంగా వెళ్లిపోవడం ప్రభుత్వ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పుకోవచ్చు అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ కార్యకలాపాలను ప్రజలకు అందేలా అర్థమయ్యేలా చర్చించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.



## కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

**గండిపేట్-విశాల భారతి:** కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వార్డులోని ఎ బ్లాక్ లో హిదయత్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతీ ఒక్కరు కంటి వైద్య శిబిరానికి వచ్చి నేత్ర పరీక్షలు నిర్వహించుకొని అద్దాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్ వార్డు అధికారులు, శపీఉద్దీన్, రాజు, అబుబాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం - విశాలభారతి :** నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జిల్లాలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు జాడి దినేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని అన్నారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులకు చదువుని అమ్ముకుంటూ వారికి చదువుదూరం అయ్యేలా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నాయి అని అన్నారు. విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రవేట్ పాఠశాలలో మరియు కళాశాలలో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజుల దోపిడీ చేస్తున్నారని ట్యూషన్ ఫీజులు పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారని దీని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రైవేట్ కార్పొరేట్ అధికంగా శక్తులు వసూలు చేస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తూ విద్యను నీరుగారుస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఫీజులు కోసం నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. విద్యాసంస్థలు గ్రామాలలోకి వచ్చి తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి తక్కువ ఫీజు చెప్పి క్లాసులు స్టార్ట్ అయిన కొద్ది రోజులకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు అని వారు అన్నారు. పాఠశాలల్లోనే బుక్స్ యూనిఫామ్స్ పిల్లలకి కావలసిన ప్రతి ఒక్కటి పాఠశాలలోనే అమ్ముతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు ప్రవేట్ స్కూల్లో, స్కూల్ బస్సులలో పిల్లల్ని ఇష్టం వచ్చినట్లు కూర్చొబెట్టి ప్రయాణం చేపిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండలం నాయకులు దుర్గం సందీప్, జాడి ప్రకాష్, జిమ్మిడి వంశీ, దుర్గం సురేందర్, జాడి రితీష్,జాడి వినయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.



## జీవన్ రెడ్డి పోటీ చేసిన వారి పరిస్థితి మైసమ్మ ముందు పొట్టేలు కొట్టేసినట్టే!

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.**

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి:** ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై పోటీ చేసిన వారి పరిస్థితి మైసమ్మ ముందు పొట్టేలు కట్టేసి నట్లే అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల మండల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై గెలిచే దమ్ము ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు . ఆర్మూర్లో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాతో ఆర్మూర్ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆర్మూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై పోటీ చేస్తే వారికి డిపాజిట్లు కూడా గల్లంతయితాయని కవిత పేర్కొన్నారు. దేశమంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, మూడోసారి విజయం సాధించి, హ్యాట్రిక్ కొట్టి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి మళ్లీ అవుతారని ఆశా భవాని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ఉంది అని తెలిపారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం 24 గంటలు ఉచిత కరెంటు,రైతు బీమా, పెన్షన్లు ఇంత పెద్ద మొత్తంలో లేవని అన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కు అభిమానంతో ఉండాలని మళ్లీ టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని సభాముఖంగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ,జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపోరు సభను జయప్రదం చేయండి

**మణుగూరు - విశాలభారతి :** కొత్తగూడెంలో జూన్ 04న జరుగు ప్రజాపోరు గర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి ధుర్గ్య ల సుధాకర్ లో మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంట గ్రామంలో కరపత్రాలు పంచుతూ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని కోటి భూములకు పట్టాలి ఇవ్వాలని గిరిజన బంధు అందరికీ వర్తింపజేయాలని, నిరుద్యోగ నిరుద్యోగ భృతి ఇవ్వాలని ,సొంత స్థలం ఉన్నటువంటి పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తదితరు అనేక డిమాండ్స్ పై జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు, చింతల దశరథ జరుకుల వీరమ్మ ,లక్ష్మి నాగేశ్వరావు బద్రి తదితరులు పాల్గొన్నారు.



భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా అధికారం చేపట్టి తోమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులోని మాదాపూర్ దసపల్ల హోటల్ లో మీడియా ఇంటరాక్షన్ సమావేశాలకు ముఖ్య అతిథిగా వచ్చేసిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ స్వాగతం పలుకుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.

# రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**మణుగూరు - విశాల భారతి :** మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 21 రోజులపాటు పండగలా నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులు ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై పినపాక నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు , ప్రజలను విస్తృతంగా భాగ్యస్వాములను చేస్తూ ఘనంగా జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజులపాటు అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అవతరణ జరిగి 10 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పండుగ వాతావరణం లో రోజుకో కార్యక్రమం చొప్పున 21 రోజులపాటు తెలంగాణ సాధించిన విజయాలను ప్రజలకు తెలిసేలా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారురాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పల్లె పల్లెలను జరగాలని ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఆ గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావం ముందు తర్వాత జరిగిన అభివృద్ధి ప్రస్తుత రాష్ట్రంలో అమలుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా ఆయా శాఖ అధికారులు ఫోటో ఎగ్జిబిషన్ వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించం నర్సరీలు డంపింగ్ యార్డులు కల్లాలు రైతు వేదికలు, స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె పకృతి వనాలు , క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు, అభివృద్ధిపై గ్రామాలలో దండోరాలు వేసి ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు.అధికారులు ఆయా శాఖల వారీగా సమన్వయంతో పనిచేయాలి అంతా కలిసి కట్టుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు వివిధ వర్గాల వారికి వృత్తుల వారిగా సమాజంలోని ప్రజలందరిని భాగ్యస్వాములను చేస్తూ ఆయా కార్యక్రమాలు ప్రణాళికలు రూపొందించి ప్రజలను భాగ్యస్వామ్యం చేయాలన్నారు.

విశాల భారతి

vishalabharati
Telugu Daily


బుధవారం, హైదరాబాద్ 31 మే 2023



## సేవ చేయాలనే తపన ఉండాలె.

**హైదరాబాద్,విశాల భారతి:** సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని తార్నాక కమ్మవారి సేవా సంఘం పేర్కొంది. ఈ మేరకు మంగళవారం తార్నాక ఉప్పల్ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన మంచినీరు మజ్జిగ పంపిణీ కేంద్రం వద్ద వాన దారులకు ప్రజలకు సంఘం ప్రతినిధులు మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం మొదలైన నాటి నుండి ఎండలో అటు ఇటు తిరిగే వారు ఇబ్బందులు పడుతున్న ఉద్దేశంతో సేవా దృక్పథంతో మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు 500 లీటర్స్ పైగా మజ్జిగ ను తయారు చేసి పంపిణీ చేస్తున్నామని, రోజు రోజుకు మజ్జిగ కేంద్రానికి ప్రజల తాకిడి పెరుగుతుండడంతో దాన్ని తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## బిజేపి జిల్లా అధ్యక్షురాలుగా చిర్రా సరస్వతి



**మణుగూరు - విశాలభారతి :** భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పినపాక నియోజకవర్గం వర్గానికి చెందిన చిర్రా సరస్వతి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జిల్లా కేంద్రమైన కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ జిల్లా లోని మహిళల సమస్యల పట్ల అవగాహన పెంచుకొని వారి ఉన్నతి కోసం పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యున్నత పదవికి గిరిజన మహిళ అయిన ముర్మును నియమించడం, అదేవిధంగా రాష్ట్ర గవర్నర్గా తమిళ సై సౌందర్యం సౌందర్ రాజన్ ను నియమించడం మహిళల పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న గౌరవాన్ని సూచిస్తున్నదని కొనియాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం జిల్లా లోని మహిళలలో చైతన్యం తీసుకువస్తానని తెలిపారు.

# బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్లా లేనట్లా....?



**గండిపేట్ - విశాలభారతి :** అక్రమ నిర్మాణాదారులు బరితెగిస్తున్నారు అడ్డుకునేవారు లేరన్న ధీమాతో అక్రమ నిర్మాణాలను జోరుగా సాగిస్తున్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు గ్రామపంచాయతీ వ్యవస్థ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ గా మార్చు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా బహుళాంతస్తులు భవనాలు బహుళ అంతస్తుల నిర్మాణాలలో కొన్ని అక్రమ నిర్మాణాలు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగే నిర్మాణాల వెనుక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నగర శివారు కావడంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి ఇది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అక్రమ నిర్మాణాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంటే అడిగే వారు లేకపోవడంతో 1వ వార్డులో 100ఫీట్ల రోడ్డును ఆక్రమిస్తుంటే స్థానిక కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం విడ్డూరమని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకేంటి అడ్డు అంటూ ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు అనకొండ నిర్మాణాలను తలపిస్తున్నాయి. దీనికి తోడు ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి అధికారులు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తుండడంతో ఈ తంతు కొనసాగుతుందని ఆరోపణలు స్థానికంగా బాగా వినిపిస్తున్నాయి అక్రమ నిర్మాణాలపై ఎవరికి పట్టకపోవడంతో అక్రమ నిర్మాణదారులు సైతం తమ పనిని తాము యదేచ్ఛగా నిర్వహించుకుంటూ పోతున్నారు ఇది ఇలా ఉంటే మున్సిపల్ కార్పొరేషన్ సక్రమ నిర్మాణాల బదులు అక్రమ నిర్మాణాలే ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరు ముందుకు వచ్చి అడిగిన బెదిరింపులు దబాయింపులు తప్ప సరైన సమాధానం చెప్పే నాధుడు లేదని సమాధానాలు వినిపిస్తున్నాయి అధికారులు ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణాదారులకు మెండుగా సహకరిస్తుండడంతో నిర్మాణాలు సాఫీగా కొనసాగుతున్నాయని స్థానికులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది మున్సిపల్ కార్పొరేషన్ కిందిస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణాల గురించి కదిలిస్తే అక్రమ అక్రమాలపై తాము ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలుపుతున్నారు. కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదని విమర్శలు స్థానిక ప్రజల నుంచి వస్తున్నాయి. కళ్ళకు కట్టినట్టు బహుళ అంతస్తులు నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సర్వత్ర ఆసక్తిగా మారింది మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వార్డులలోని డిస్కవరీ స్కూల్ ఎదురుంగా 100 ఫీట్ల రోడ్డు అక్రమిస్తూ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నోటీసులు ఇస్తున్నామని హడావుడి చేసినప్పటికీ అది కేవలం నామమాత్రంగా గోచరిస్తుంది ఎందుకు అక్రమ నిర్మాణాదారులు నిర్మాణాలకు కొనసాగించడమే ఎందుకు నిదర్శనం ప్రజా ప్రతినిధులు కిందిస్థాయి అధికారులు అందిన కాడికి దండుకొని నిర్మాణదారులకు పూర్తి సహకరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారులు నిర్మాణదారుల మధ్య లోపాయికారి ఒప్పందం వల్లే నిర్మాణాలు కొనసాగుతున్నాయి అనేది స్థానిక ప్రజల విమర్శ మున్సిపల్ కార్పొరేషన్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడానికి అధికారులు ఉన్నట్లా లేనట్లా అనే సందేహం కలుగుతుంది అధికారులు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపంతో ఇదంతా జరుగుతుందని కొందరు అభిప్రాయపడుతుంటే కిందిస్థాయి అధికారుల సహాయ సహకారాలతోనే ఇంత జరుగుతుందని మరికొందరు తెలుపుతున్నారు ఏది ఏమైనా అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణదారులకు వరంగా పరిమళించినట్లుగా స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.



## తెలంగాణ 10 వసంతాల వేడుకలు

**హైదరాబాద్,విశాల భారతి:** సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 10 వసంతాల వేడుకలు ఘనంగా జరుపుకుంటుందని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం నాంపల్లి గృహకల్ప లోని కార్యాలయంలో అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గం తో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భవించింది 10 వసంతాలు అనే పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ముజీబ్ మాట్లాడుతూ జూన్ 2న గృహకల్ప కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి అమరవీరుల స్థూపం వరకు ఉద్యోగులతో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా 20 రోజులపాటు ప్రతి రోజు సుపరిపాలన పై సదస్సు తో పాటు తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగుల సమస్యలతో పాటు కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమలు చేసి జూలై నెల నుండి పిఆర్సి కమిటీ వేసి ఐ ఆర్ విడుదల చేయాలని కోరారు. అలానే డీఏ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ మురళిని కేంద్ర సంఘం లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు...



శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ( దర్వేషిపురం ) అమ్మవారి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కె ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్



## కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలి

**భద్రాచలం - విశాలభారతి :** సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భద్రాచల పట్టణం లోని వివిధ కూడళ్లలో సిఐటియు పతాకావిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో సిఐటియు పట్టణ కన్వీనర్, కో కన్వీనర్లు ఎం.బి నర్సారెడ్డి ,ఎం రేణుకలు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, కార్మిక చట్టాలన్నీ తుంగలో తొక్కుతూ, కార్మిక హక్కులను కాలరాస్తూ ,43 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను ఇబ్బందులుకు గురిచేస్తున్నదని ,బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో బిజెపికి సరైన బుద్ధి కార్మికులే చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు సిఐటియు 53వ వార్షికోత్సవ సభలను గ్రామపంచాయతీ కార్మికులు, చెన్నుపాటి జిసిసి హమాలీ కార్మికులు, వివో ఎల దీక్షల దగ్గర, ఏరియా హాస్పిటల్ కార్మికులు, పెయింటర్స్ యూనియన్ ,చిరు పండ్ల వర్తకులు , ఫుట్పాత్ కార్మికులు, సిఐటియు పతాకాలను ఆవిష్కరించినారు ,ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఏన్ నాగరాజు ,జి లక్ష్మణ్, అప్పారి రాము, అజయ్ కుమార్ ,సిహెచ్ రమేష్ ,వి రాము ,కాపుల రవికుమార్, జాకీ ,సాయి, శ్రీను ,రమాదేవి ,వాసు, బాలాజీ ,గోపాలకృష్ణ, చంద్ర లీల , వెంకటలక్ష్మ,బి రామకృష్ణ ,జక్కుల కృష్ణార్జున రావు, సుబ్రహ్మణ్యం, ప్రసాదు, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## 43 వ రోజు కొనసాగిన గడప గడపకు బీజేపీ ప్రజాయాత్ర



**శేరిలింగంపల్లి-విశాలభారతి :** గడప గడపకు బీజేపీ రవన్న ప్రజాయాత్ర కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ లోని రాజరాజేశ్వరినగర్, గోల్డెన్ తులిప్ లలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ,కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ప్రజలకు వివరిస్తూ బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం శక్తి వంతమైనా దేశంగా ఎదుగుతుదంటే అది మోడీ వల్లనే అని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్,రామ జన్మభూమి , జిఎస్టి అమలు,నోట్ల రద్దు, స్వచ్ఛ భారత్,పిఎం కిసాన్ యోజన,ఇలా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలకు కావల్సింది హంగు ఆర్భాటాలు కాదని,కనీస అవసరాలైన సరైన రోడ్లు,మంచి నీళ్ళు , డ్రైనేజీ,సనిటైజేషన్,స్ట్రీట్ లైట్స్,పార్కులు,ఇలా మౌలిక సదుపాయాలు ప్రతి కాలనీ , ప్రతి బస్తీలలో కల్పించాలని హితవు పలికారు.ఈ బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు, నాయకులకు వసూళ్లు,కబ్జాలపై ఉన్న దృష్టి ప్రజా సమస్యలపై లేదన్నారు. రేపు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాదాయత్రలో ప్రజలు తెలియజేసే ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకుని,ప్రతి సమస్యను ప్రణాళికా బద్దంగా అన్ని డివిజన్లలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామనీ హామీ ఇచ్చారు.గతంలో మా నాన్న బిక్షపతి యాదవ్ నియోజకవర్గంలో అన్ని కాలనీలు, బస్తీలను అభివృద్ధి బాటలో నడిపించారని, పాదయాత్రలో అందరూ గుర్తు చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. నేను కూడా మా నాన్న బాటలోనే నడుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నీలం కృష్ణ ముదిరాజ్,ఆంజనేయులు , చంద్ర శేఖర్ యాదవ్,ఎల్లేష్, అనిల్ కుమార్ యాదవ్,రాజు, కిరణ్,మల్లేష్,నరేష్,మధు యాదవ్,మన్యం కొండ్ సాగర్, పద్మ,పార్వతి, నాగులు, మల్లీశ్వరి, సాగర్ ,మల్లేష్, నరేష్,నరసింహ,శ్రీను, శ్రీనివాస్,మన్యం,నవీన్ రెడ్డి, కుమార్,అరుణ్,అనిల్,చరణ్, రామ్ రెడ్డి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న కార్పొరేటర్లు..



**బోడుప్పల్ - విశాల భారతి :** షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయిన బాధితుడికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి.. ఇటీవల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని కిషోర్ అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్ హెచ్చుతగ్గులతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ చెందిన పలువురు కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు బాధితుడు కిషోర్ కు అరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రాగా మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి గార్ల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి షార్ట్ సర్క్యూర్ జరిగి వారం రోజులు కావొస్తున్నా అధికారులు ఘటనపై దర్యాప్తు చేపట్టకపోవడం, బాధితుడికి నష్టపరిహారం అందించకపోవడం దారుణమని, బాధితుడికి వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతి లింగం,వెంకటేష్ గుప్త,తోటకూర మల్లేష్ యాదవ్, పోగుల దిలీప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,సింగిరెడ్డి రాజు రెడ్డి,తోటకూర రాజు యాదవ్,విశ్వం గుప్త,బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ తోటకూర చందర్ యాదవ్, మాజీ వార్డ్ మెంబెర్ తోటకూర రవీందర్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోటకూర రాహుల్ యాదవ్, సాయి రెడ్డి,కిషోర్, దొంతి లింగం, మధు,నర్సింగ్ రావు, దయాకర్,తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్ కోసం 2 లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి వేముల



**బాల్కొండ - విశాలభారతి :** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన ఎన్. లక్ష్మి గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది.ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి రాగా బాధిత మహిళను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ చేయించి గుండె ఆపరేషన్ కొరకు 2 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు.2లక్షల ఎల్ఓసి కాపీని మంగళవారం నాడు బాధిత మహిళ భర్త ఎన్. ముత్తెన్న కు మంత్రి అందజేశారు.నిరుపేదలమైన తాము వైద్యం కొరకు అంత ఖర్చు భరించలేమని మంత్రి దృష్టికి తీసుకురాగానే,నిమ్స్ లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పడమే కాకుండా, గుండె ఆపరేషన్ కొరకు రెండు లక్షల ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారు. ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని ముత్తెన్న అన్నారు.

### సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చెయ్యండి.

**దేవరుప్పల - విశాలభారతి :** ఖమ్మం జిల్లా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జూన్ 4న నిర్వహించే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, ఎక్స్ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి కోరారు. దేవరుప్పల మండలం,కామారెడ్డిగూడెం బస్ స్టాప్ ఆవరణలో ఉన్న షేక్ బందగీ స్తూపం వద్ద సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షతన మంగళవారం బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తోందని..గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని.. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని. జూన్ 4వ తేదీన కొత్తగూడెం బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మాక్లూర్ మండల స్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**ఆర్మూర్, విశాల భారతి** ముఖ్యమంత్రి తనకు అత్యంత ఇష్ట దైవమని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తనకు వెయ్యి ఏనుగుల బలమనిపీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. మాక్లూర్ లోని అడవి మామిడిపల్లి సమీపంలో గల వంజరి సంఘం ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగిన మాక్లూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే బీఆర్ఎస్ అతిపెద్ద కుటుంబమని అభివర్ణించారు. "పథకమేదైనా అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రమే నెంబర్‌వన్.450 పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ వంటి దమ్మున్న సీఎం దేశంలోనే లేరు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమంపై చర్చకు సిద్ధమా?. ఇక్కడ అమలవుతున్న ఒక్క పథకమైనా దేశంలో ఎక్కడైనా ఉందా?.కొందరు సన్నాసులు తెలంగాణ వస్తే ఏమొస్తదన్నారు.ఆ సన్నాసులకు ఇదే నా సమాధానం.

తెలంగాణ వస్తే రైతుబంధొచ్చింది.రైతుబీమా వచ్చింది.24 గంటల ఉచిత కరెంటొచ్చింది. ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయి.మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయి .ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మన మత్స్యకారుల జీవితాలకు వెలుగొచ్చింది.గొర్రెల సంపదతో మన యాదవ సోదరుల వాకిళ్ళు కళకళలాడుతున్నాయి. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడ పిల్లలు పెండ్లిండ్లు జరుగుతున్నాయి.ఇంకా దళిత, గిరిజన బంధు, కేసీఆర్ కిట్లు వంటి స్కీములొచ్చాయి.లక్షలాది ఉద్యోగాలొచ్చాయి.ఐటీ ప్రాజెక్టులొచ్చాయి.భారీ పరిశ్రమలొచ్చి లక్షలాదిమందికి ఉద్యోగాలొచ్చాయి.పల్లెల, పట్టణ ప్రగతొచ్చింది. ఆ ప్రగతితో లెక్కలేనన్ని అవార్డులొచ్చాయి.దండగన్న వ్యవసాయం పండగయింది.జీడీపీ, తలసరి ఆదాయం, వరి పంట దిగుమతి,ధాన్యం కొనుగోలు, గొర్రెల పెంపకంఇలాఅన్ని రంగాలలో మనమే ముందున్నాము. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ లు అష్టదరిద్రులు. తెలంగాణ వ్యతిరేక అపశకునపక్షులు. ఎంపీ అరగుండు అరవింద్ నిజామాబాద్ జిల్లా కు పట్టిన శని.కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ చావుకోరే కాలకేయులు.బుద్ధి లేని రెండు ప్రమాదకర జాతీయ పార్టీలతో మనం యుద్ధం చేస్తున్నాం.ఈ ఎన్నికలు మనకు కీలకం. వచ్చే ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి.కేసీఆర్ హ్యాట్రిక్ గెలుపే తెలంగాణకు నిజమైన పండగ కావాలి. ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీళ్ల సరఫరా జరుగుతోంది. చెరువుల్లో మత్స్య సంపద పెరుగుతోంది.నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాల వారికి 200కు పైగా భవనాలకు నిధులిచ్చాం. వాటిలో దాదాపు 10 మల్టీ పర్పస్ కమ్యూనిటి హాళ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరయ్యాయి. 17 వందల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాం. గృహ లక్ష్మీ ద్వారా సొంత స్థలాలు ఉన్న మరో మూడు వేల మందికి ఇండ్లు కట్టుకోవడానికి మూడు లక్షల చొప్పున ఇస్తున్నాం. కవితక్క పాత్ర లేని ఆర్మూర్ అభివృద్ధిని ఊహించలేం.

కవితక్క ఆశీస్సులతోనే నాకు జీవోల జీవన్ రెడ్డి అనే పేరొచ్చింది.వివిధ కులాల ఫంక్షన్ హాళ్ల నిర్మాణానికి కర్మ, కర్త, క్రియ కవితక్కే. ఆర్మూర్ లో మూడోసారి గెలుపునాదే.నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. మా నాయన సర్పంచు కాదు. మా అమ్మ ఉప సర్పంచు కాదు. నేను సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చా. అయినా నన్ను ఆదరించిన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల మనసు గొప్పది.

పార్టీ కార్యకర్తల కాళ్ళు కడిగి నా నెత్తిన చల్లుకున్నా వారి రుణం తీర్చుకోలేను అని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలి. మనమంతా కష్టపడి మూడో సారి బీఆర్ఎస్ ను అధికారంలోకి తెచ్చుకుందాం. నేను మీ బిడ్డను మళ్లీ ఆశీర్వదించండి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

**గులాబీ వర్ణశోభితమైన మాక్లూర్**

బీఆర్ఎస్ శ్రేణుల కోలాహలంఇదిలావుండగా బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మాక్లూర్ గులాబీ వర్ణ శోభితమైంది. పార్టీ శ్రేణుల కోలాహలంతో సమ్మేళనం జరిగిన ప్రాంగణం సందడిగా మారింది. మాక్లూర్ ఊరంతా పార్టీ పతాకాలు, ఫ్లెక్సీలతో గులాబీ మయమైంది. సమ్మేళనానికి హాజరైన వేలాది మంది బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు చేసిన "జై కేసీఆర్, దేశ్ కీ నేత కేసీఆర్, జై కవితక్క, జై జీవనన్న, జై తెలంగాణ" నినాదాలతో మాక్లూర్ దద్దరిల్లింది.

**నూతన వస్త్రాల ప్రధానం**

పార్టీ నేతలు, కార్యకర్తలను సత్కరించిన జీవన్ రెడ్డి దంపతులు పార్టీ కుటుంబ సభ్యులకు ఘనంగా విందు కాగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రజిత రెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు. సమ్మేళనానికి సతీ సమేతంగా హాజరైన పార్టీ కార్యకర్తలకు, వారి సతీమణులకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రజిత రెడ్డి దంపతులు నూతన వస్త్రాలను పెట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు. సమ్మేళనం సందర్భంగా ఘనంగా విందు భోజనం ఏర్పాట్లు చేశారు. భోజనం ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించిన జీవన్ రెడ్డి దంపతులు పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రజిత రెడ్డి దంపతులు కార్యకర్తల యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. ఈ

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్, శాసన మండలి వైస్ ఛైర్మన్ బండ ప్రకాష్, టీఎస్ డబ్ల్యు సీడీసీ చైర్ పర్సన్ ఆకుల లలిత, జడ్పీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, సీనియర్ నాయజిల్లా గ్రంధాలయం ఛైర్మన్ ఎల్ ఎం బీ రాజేశ్వర్, రాజారామ్ యాదవ్,కోటపాటి నరసింహ నాయుడు ,డాక్టర్ మధు శేఖర్ గారితో లతో పాటు మాక్లూర్ మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త సినిమాలపై భానుమతి క్లారిటీ

'భానుమతి..సింగిల్‌పీస్..హైబ్రీడ్ పిల్ల' అంటూ తెలుగు చిత్రసీమలో అరంగేట్రంతోనే యువతరం హృదయాల్ని గెలుచుకుంది సాయిపల్లవి. అనతికాలంలోనే అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. వైవిధ్యమైన కథాంశాల్ని ఎంపికచేసుకుంటూ తనదైన అద్భుతాభినయం, అసాధారణ నృత్యప్రతిభతో తిరుగులేని గుర్తింపును సంపాదించుకుంది. ఈ తమిళ సోయగం 'ప్రేమమ్' చిత్రం ద్వారా కథానాయికగా వెండితెరకు పరిచయమైన విషయం తెలిసిందే. అందులో మలర్‌గా ఆమె పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఈ సినిమా విడుదలై ఎనిమిదేండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సోషల్‌మీడియలో 'ప్రేమమ్' హ్యాష్‌టాగ్‌ను ఆమె అభిమానులు ట్రెండ్ చేస్తున్నారు. ఎనిమిదేండ్ల కెరీర్‌లో ఆమె పోషించిన అద్భుతమైన పాత్రలు, సాధించిన విజయాల గురించి చర్చించుకుంటున్నారు. అయితే గత రెండేళ్లుగా సాయిపల్లవికి తెలుగులో ఆశించిన విజయాలు రాలేదు. లవ్‌స్టోరీ, శ్యామ్‌సింగరాయ్, విరాటపర్వం చిత్రాలు మెప్పించలేకపోయాయి. గత ఏడాది కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్నది సాయిపల్లవి. తెలుగులో గ్యాప్ రాలేదని, తానే తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది సాయిపల్లవి. ప్రస్తుతం ఆమె శివ కార్తికేయన్ సరసన ఓ తమిళ చిత్రంలో నటిస్తున్నది.





# అలుపులేని పరుగు

చిత్రసీమలో దాదాపు రెండు దశాబ్దాలుగా రాణిస్తున్నది త్రిష. ఇప్పటికీ వన్నె తరగని అందంతో అలరారుతున్నది. ఐదేళ్ల క్రితం వచ్చిన '96' చిత్రంతో త్రిష కెరీర్ మరలా ఊపందుకుంది. ఇక ఇటీవల విడుదలైన 'పొన్నియన్ సెల్వన్' చిత్రం ఆమెకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చింది. ఈ సినిమాలో మహారాణి కుందవైగా ఆమె నటన ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. ప్రస్తుతం త్రిష 'రోడ్' అనే లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో నటిస్తున్నది. మరోవైపు పదిహేనేండ్ల విరామం తర్వాత 'లియో' చిత్రంలో దళపతి విజయ్‌తో జోడీ కట్టింది. ఇలా వరుస సినిమాలతో విరామం ఎరుగకుండా శ్రమిస్తున్నది ఈ చెన్నై సోయగం. తాజా సమాచారం ప్రకారం ఈ భామ మరో మహిళా ప్రధాన చిత్రానికి అంగీకరించిందని తెలిసింది. వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించనున్న ఈ చిత్రానికి గౌరవ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తారు. విశేషమేమిటంటే.. ఈ సినిమాలో ముగ్గురు తమిళ అగ్ర హీరోలు అతిథి పాత్రల్లో నటించబోతున్నారట. ప్రస్తుతం ఈ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

## బాలయ్య మూవీకి 'భగవత్ కేసరి' టైటిల్..!

బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో భారీ హైప్‌తో 'NBK108' సినిమా రూపొందుతోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా చాలా వరకు చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఇక మంచి అంచనాలతో రూపొందుతోన్న ఈ మూవీకి ఎలాంటి టైటిల్ ఫిక్స్ చేస్తారోనని నందమూరి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో బాగా ఆలోచన చేసి, కథను బట్టి ఈ సినిమాకి 'భగవత్ కేసరి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది.. అయితే 'ఐ డోంట్ కేర్' అనేది ట్యాగ్ లైన్. మరి ఈ టైటిల్ ఖరారు ఎంతవరకు నిజమో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు కాస్త ఓపిక పట్టాల్సిందే. ఇక సాహు గారపాటి - హరీశ్ పెద్ది ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 10వ తేదీన బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను ఎనౌన్స్ చేయనున్నట్టుగా చెబుతున్నారు. టైటిల్‌కి తగిన ఈ పాత్రలో బాలయ్య విజృంభణ ఒక రేంజ్‌లో ఉంటుందని అంటున్నారు. బాలయ్య మార్క్ మాస్ యాక్షన్ తోనే ఈ సినిమా నడుస్తుందని అనిల్ రావిపూడి ఎప్పుడో క్లారిటీ ఇచ్చేశాడు.






## 'భోళాశంకర్' పాటల సందడికి వేళైంది!

మెగాస్టార్ చిరంజీవి హరోగా మెహర్ రమేశ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భోళా శంకర్'. ఈ మూవీపై ప్రేక్షకాభిమానుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. ఇక ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అభిమానులను ఓ రేంజ్‌లో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇందులో చిరు సరసన తమన్నా కథానాయిక నటించనుండగా.. చిరంజీవి చెల్లెలి పాత్రలో కీర్తి సురేశ్ కనిపించనుంది. ఇకపోతే ఈ మూవీకి సంబంధించి తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆసక్తికర అప్డేట్ అందించింది. త్వరలోనే భోళాశంకర్ పాటలు అభిమానుల ముందుకు తీసుకువస్తామని తెలిపింది. భోళాశంకర్ మెగా మ్యూజిక్ మేనియా వచ్చేస్తోందంటూ మెగా ఫ్యాన్స్‌కు అదిరే ట్రీట్ అందించింది.ఇక మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.